


# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

బుధవారం 03-09-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 134 రూ॥ 6.00















# అసలైన సైనికుడు "హరీష్"




- అడుగడుగునా కేసీఆర్ కు అండగా నిలిచిన నాయకుడు
- ప్రతి క్షణం పార్టీని కంటికి రెప్పలా కాపాడిన రక్షకుడు
- టీఆర్ఎస్ పుట్టుక నుంచి పార్టీ కోసం పని చేసిన నాయకుడు
- పార్టీ బలోపేతంలో కీలకపాత్రదారి హరీష్
- తెలంగాణ మొత్తం టీఆర్ఎస్ జెండా ఎగరడానికి కారణం హరీష్
- కేసీఆర్ ఆదేశాలతో పార్టీ కోసం ప్రాణాలు పణంగా పెట్టిన నాయకుడు
- ఉద్యమ స్వరం ఊరూర నింపిన నాయకుడు
- ఊరూరు పార్టీకి కంచుకోట చేసిన నాయకుడు హరీష్
- కేసీఆర్ కీర్తిని నలుదిశలా ప్రసరింప జేసిన నాయకుడు హరీష్
- అవమానాలు భరించాడు
- పార్టీని అర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించాడు
- ఉద్యమ సమయంలో అన్నీ తానై ముందు నడిచాడు
- అందర్నీ సమన్వపరుస్తూ పార్టీని కంచుకోట చేశాడు
- తెలంగాణలో బీఆర్ఎస్‌ను తిరుగులేని శక్తిగా నిలిపాడు




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


**హైదరాబాద్,నేటిధాత్రి:**
అత్త మీద కోపం దుత్త మీద చూపించడం అంటే ఇదే! ఎమ్మెల్సీ కల్వకుంట్ల తన వేలుతో తన కన్నే పొడుచుకున్నారు.. మాజీ మంత్రి హరీష్‌రావు, సోదరుడు సంతోష్‌లను అబాసు పాలు చేయాలన్న తాపత్రయంలో మొదటికే మోసం తెచ్చుకున్నారు. విపరీతమైన వ్యాఖ్యలు చేసి పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. పార్టీలో కొందరు పొగబెడుతున్నారంటూ చేసిన తన వ్యాఖ్యలకన్నా, తానే పొగ పెట్టుకుంటున్నట్లు కనిపిస్తున్నారు. అయినా హరీష్‌రావు లాంటి నాయకుడిపై ఆరోపణలు చేస్తే జనం నమ్ముతారనుకోవడం కవిత మూర్ఖత్వం. కవిత లేనప్పుడే పార్టీ పురుడు పోసుకున్నది. కవిత లేనప్పుడే పార్టీ బలమైన పునాదులువేసుకున్నది. కవిత లేనప్పుడే పార్టీ బలమైన శక్తిగా మారింది. కవిత వల్లపార్టీకి జరిగిన మేలు లేదు. బిఆర్ఎస్ లేకపోతే కవిత లేదు. కేసిఆర్ కూతురు కాకపోతే కవితకు రాజకీయమే లేదు. ఆ విషయం మర్చిపోయినట్లున్నారు. కవితను నాయకురాలు చేసిందే బిఆర్ఎస్ పార్టీ. ఆమెకు రాజకీయ జీవితం ఇచ్చిందే బిఆర్ఎస్. ఆ పార్టీ కేసిఆర్ చేతనే పురుడుపోసుకోవచ్చు. కాని ఆ పార్టీ అడుగులు వేయడంలో హరీష్ పాత్రే కీలకమైంది. గొప్పది. ఒక రకంగా చెప్పాలంటే హరీష్‌రావు లేకుంటే పార్టీ నడిచేదే కాదు. హరీష్‌రావు లేకుంటే పార్టీ ఇంత కాలం బతికేదే కాదు? ఇది ముమ్మాటికీ నిజం. తన జీవితం మొత్తం పార్టీకోసం అంకితం చేసిననాయకుడు హరీష్‌రావు. తన జీవిత లక్ష్యాన్ని కాదనుకొని పార్టీ కోసం జీవితం త్యాగం చేసిన నాయకుడు హరీష్‌రావు. వస్తుందో రాదో తెలియని తెలంగాణకోసం ఆయన పడిన తాపత్రయం అంతా ఇంతా కాదు. కేసిఆర్ రాజకీయ పార్టీ నామకరణం చేసి, హరీష్‌రావు భుజాల బాధ్యతలు పెట్టారు. అప్పుడు కవిత ఇండియాలో కూడా లేరు. ఎప్పుడైతే టిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో బలపడిందో అప్పుడు కవిత ఇండియాకు వచ్చారు. అప్పటికే కేసిఆర్ బలమైన నాయకుడుగా మారిపోయారు. అందుకు హరీష్‌రావు పాత్ర ఎంతో గొప్పది. నిజంగా తండ్రి మీద కవితకు ప్రేమ వుంటే ఆమె ఆనాడు టిఆర్ఎస్‌లో చేరాలి. పార్టీకోసం పనిచేయాలి. కాని ఆ పని చేయలేదు. తండ్రి పేరు చెప్పుకొని జాగృతి సంస్థ ఏర్పాటు చేశారు. జాగృతితో ముందుకు సాగారు. కాని ఏనాడు పార్టీ కోసం కష్టపడింది లేదు. తనదారి తాను ఎంచుకొని వెళ్లారు. తెలంగాణ ఉద్యమంలో భాగాస్వామ్యమయ్యారే గాని, బిఆర్ఎస్‌కు మేలుచేసింది లేదు. బిఆర్ఎస్ కోసం పని చేసింది లేదు. తెలంగాణ వచ్చిన తర్వాతే కవిత పార్టీలోకి వచ్చింది. ఎంపి సీటు తీసుకున్నది. గెలిచింది. బిఆర్ఎస్‌లో ఆమె ప్రస్తానమంతా పదేళ్లు మాత్రమే. కాని హరీష్‌రావు పాత్ర 26 సంవత్సరాలు. పార్టీ పురుడు పోసుకున్న నాటి నుంచి పార్టీకి ప్రాణం పెట్టి పనిచేశాడు. అలాంటి నాయకుడిని అవినీతి పరుడు అని కవిత అంటే జనం కూడా నమ్మరు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని కవిత మాట్లాడడం అంటేనే పరోక్షంగా తన తండ్రి కేసిఆర్‌ను ఇరికించినట్లే లెక్క. పైగా హరీష్‌రావును రెండోసారి అందుకే పక్కన పెట్టారంటూ లేనిపోని ముచ్చట్లు చెప్పితే కేసిఆర్ మీద ప్రజలకు వున్న నమ్మకాన్ని కవితే సన్నగిల్లేలా చేసినట్లైవుంది. పార్టీ కోసం అంత పనిచేసిన హరీష్‌రావుపై హరీష్‌రావుపై కవిత వ్యాఖ్యలు ఎట్టిపరిస్థితుల్లోనూ సరైనవి కాదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమైంది. ఒక్కసారిగా పార్టీని కుదిపేసినంత పనైంది. నిజానికి కవితపై గతంలోనే షోకాజ్‌లు నోటీసులిస్తారని అందరూ భావించారు. కాని కేసిఆర్ వేచి చూసే ధోరణి అనుసరించారు. గతంలోనే ఓసారి కేసిఆర్ ఎంతటి వ్యక్తులైనా సరే పార్టీ లైన్ దాటితే ఉపేంక్షించేదిలేదని పలు మార్లు ప్రకటించారు. ముఖ్యంగా ఈటెల రాజేందర్‌ను పంపించిన సందర్భంలోనూ ఇదే విషయం స్పష్టం చేశారు. పార్టీలో ఏ స్థాయిలో వున్నవారికైనా ఇదే వర్తిస్తుందని హెచ్చరించారు. అయితే కవిత తనకు ప్రాధాన్యత తగ్గుతుందని భావించి, రకరకాల వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. ఆఖరుకు పార్టీ రజతోత్సవ వేడుకల్లో తనకు తగిన ప్రాదాన్యత కల్పించలేదన్న అక్కసును దృష్టిలో పెట్టుకొని కేసిఆర్‌కు లెటర్ రాశారు. అది బైటకొచ్చింది. అందులో ఆమె చేసిన సూచనల ముసుగులో ఏకంగా కేసిఆర్‌ను ప్రశ్నించినట్లైంది. నిజానికి ఏ ప్రాంతీయ పార్టీలోనైనా సరే అంతర్గత ప్రజాస్వామ్యం చాలా తక్కువ. అది ఎవరైనా సరే, పార్టీ అంతర్గత సమావేశాలలో మాత్రమే వెల్లడించాలి. ఆఖరుకు రజతోత్సవ వేదికపై కేసిఆర్ ఇలా అనుసరించేది వుండే అంటూ కొన్ని కీలక సూచనలు చేశారు. అది నిజానికి పార్టీ దిక్కరణ కిందకే వస్తుంది. పైగా ఆ లెటర్ లీకైన తర్వాత పార్టీలో కేసిఆర్ చుట్టూ దెయ్యాలున్నారంటూ మరో రకమైన వ్యాఖ్యలు చేశారు. అప్పుడు కూడా కేసిఆర్ పట్టించుకోలేదు. పార్టీ శ్రేణులను కూడా పట్టించుకోవద్దని సూచించారు. ఇక మాజీ మంత్రి జగదీష్‌రెడ్డినిద్దేశించి మాట్లాడినప్పుడే ఆమెపై చర్యలు తీసుకుంటారన్న వార్తలు వచ్చాయి. ఓ వైపు కవిత తాను పార్టీలోనే వున్నానంటూనే మరో వైపు పార్టీ గురించి కొన్ని వ్యాఖ్యలు చేస్తూ వుండేవారు. చివరికి ఆమె ఏకంగా హరీష్‌రావు, సంతోష్‌రావులనుద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఆమె మెడకే చుట్టుకున్నాయి. పార్టీలో ఇంకా ఎవరిపై కవిత వ్యాఖ్యలు చేసినా సహించేవారేమో? కాని హరీష్‌రావు, సంతోష్‌రావులపై చేసిన వ్యాఖ్యలు ఆమెను సస్పెండ్ చేసే వరకు వచ్చాయి. ఏ మాటకామాట చెప్పుకోవాలి. అసలు హరీష్‌రావు లేని బిఆర్ఎస్‌ను ఊహించుకోవడమే కష్టం. ఒక్క మాటలో చెప్పాలంటే హరీష్ రావు లేకుంటే కేసిఆర్ కూడా పార్టీని నడపడం కష్టం. బిఆర్ఎస్ పార్టీకి మొదటి సైనికుడు హరీష్‌రావు. అసలైన సైన్యాధ్యక్షుడు హరీష్‌రావు. కేసిఆర్ తెలంగాణ ఉద్యమం మొదలు పెట్టిన నాడు హరీష్ తప్ప ఇంకొకరు లేరు. సంతోష్‌రావు కూడా తర్వాత వచ్చారు. అడుగడుగునా కేసిఆర్ కు అండగా వుంటూ వచ్చిన హరీష్ రావు పోషించిన పాత్ర అంత సులభమైంది కాదు. సహజంగా రాజకీయాలు వేరు. ఉద్యమ రాజకీయాలు వేరు. రెండు రకాల పాత్రలు సమర్ధవంతంగా పోషించిన నాయకుడు హరీష్‌రావు. అటు కేసిఆర్ కోసం పనిచేయాలి. ఇటు ఉద్యమం కోసం పనిచేయాలి. మరో వైపు నియోజకవర్గాన్ని అభివృద్ది చేయాలి. ఇలా మూడు పాత్రలను కూడా అలవోకగా పోషించిన ఏకైక నాయకుడు హరీష్‌రావు. పార్టీ కోసం ఆయన తిండి,నిద్రలు మానుకొని పనిచేసినరోజులు అనేకం వున్నాయి. మంత్రిగా పనిచేసిన సమయంలో కూడా హరీష్‌రావు కాళేశ్వర నిర్మాణం సమయంలో అనేక రాత్రులు అక్కడే నిద్రలు చేశారు. ఉదయమంతా పర్యటనలు, అదికారులతో రివ్యూలు, అభివృద్ధిపనులు, రాత్రికి మళ్లీ కాళేశ్వరానికి చేరి ఆ పనులు పర్యవేక్షలు చేసిన నాయకుడు హరీష్‌రావు. అలా ప్రాజెక్టు పూర్తయ్యేవరకు కాళేశ్వరం నిర్మాణ పనులతో సతమతమయ్యారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఒక అధ్భుతమైన కట్టడాన్ని తనచేతుల మీద నిర్మాణమౌతుందన్న ఆనందం ఒక వైపు, ఎంతో బాధ్యతతో పనిచేశారు. అనుకున్న సమయంలో అనుకున్న రీతిలో కాళేశ్వరం పూర్తి కావడం లో హరీష్ పాత్రను ఎవరూ శంకించలేదు. అంతగొప్పగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించని ఏకైక నాయకుడు హరీష్‌రావు. ఇక సంతోష్‌రావు విషయానికి వస్తే మొదటినుంచి కేసిఆర్ బాగోగులు చూసుకుంటూ వచ్చారు. ఈ విషయాన్ని స్వయంగా కేసిఆర్ అనేక వేదికల మీద చెప్పారు. తన కోసం తన జీవితాన్ని త్యాగం చేసినందుకే సంతోష్‌రావుకు రాజ్యసభ ఇస్తున్నానని కూడా చెప్పారు. హరీష్‌రావుపై లేనిపోని వ్యాఖ్యలు చేసి కవిత తప్పు చేసింది. కవితపై చర్యలు తీసుకోకపోతే నేరుగా పార్టీ మీద మాట్లాడేవారు పెరుగుతారు. కవిత కూడా సరిగ్గా పార్టీ ఎదుగుతున్న తరుణంలో మరింత బలపడుతుందన్న విశ్వాసం ఏర్పడుతున్న సందర్భాన్ని చూసుకొని వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. పార్టీ రజతోత్సవ సభ విజయవంతమైందని పార్టీ శ్రేణులు సంబురాలు చేసుకుంటున్న సమయంలో లేఖ రాశారు. పార్టీలో అందరికీ వేదిక మీద మాట్లాడే అవకాశమిస్తే బాగుండేదంటూ మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ అనేది జరగలేదంటూ పార్టీ శ్రేణులన్నీ కాంగ్రెస్ పార్టీ మీద ఎదురు దాడి చేస్తున్న సమయంలో తన ఫోన్ ట్యాప్ అయ్యిందని కవిత చెప్పడంతో బిఆర్ఎస్ డిఫెన్స్‌లో పడే పరిస్తితి విచ్చింది. ఇప్పుడేమో కాళేశ్వరం విషయంలో ఎలాంటి అవినీతి జరగలేదని ప్రభుత్వాన్ని డిఫెన్స్‌లో పడేసి, కాళేశ్వరం తెలంగాణ వర ప్రదాయిని అని నిరూపించే సమయంలో కవిత చేసిన వ్యాఖ్యలు పార్టీకి పూర్తిగా వ్యతిరేకమైనవే అన్నది తేలింది. ఓ వైపు కేసిఆర్ మీద ప్రేమను చూపిస్తూనే, పరోక్షంగా కాళేశ్వరంలో అవినీతికి కారకుడు కేసిఆరే అనే అర్ధం స్ఫురించేలా కవిత వ్యాఖ్యలు చేసిన పార్టీ నుంచి దూరమైంది. ఏది ఏమైనా హరీష్‌రావుపై కవిత చేసిన వ్యాఖ్యలు తెలంగాణ సమాజం కూడా స్వాగతించలేదు. ఆమెపై తెలంగాణ సమాజం నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత ఎదురైందని చెప్పక తప్పదు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



బుధవారం 03-09-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 134 రూ॥ 6.00

## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు



**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావును కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఏఐసీసీ పిలుపు మేరకు 2021లో పీసీసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు అయింది. రేవంత్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్ట్.. రేవంత్ రెడ్డికి హాజరు మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణ వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని పిటిషన్ దాఖలు చేశారు. సృజన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు పీపీని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే నెల 9కి వాయిదా వేసింది.

# బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్







- కేసీఆర్ సంచలన నిర్ణయం..
- బీఆర్ఎస్ కీలకనేత హరీష్ రావుపై ఎమ్మెల్సీ కవిత చేసిన కామెంట్స్ దుమ్ముదుమారం..
- హరీష్, సంతోష్‌లపై విమర్శలతో పార్టీ సీరియస్
- భారాస ప్రధాన కార్యదర్శులు సోమ భరత్ కుమార్ టి రవీందర్రావు పేరిట ప్రకటన విడుదల

హైదరాబాద్ ,నేటిధాత్రి: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై భారత్ రాష్ట్ర సమితి పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు.క్రమశిక్షణ ఉల్లంఘన కింద పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు బారాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సోమ భరత్ కుమార్ టి రవీందర్ రావు పేరిట ప్రకటన విడుదల చేశారు. గతంలో అమెరికా పర్యటన అనంతరం కెసిఆర్ దేవుడు అని.. ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని పరోక్షంగా విమర్శలు చేసిన కవిత.. ఇప్పుడు నేరుగా బిఆర్ఎస్ కీలకనేత,మాజీ మంత్రి హరీష్ రావు,సంతోష్ లపై విరుచుకుపడుతూ చేసిన కామెంట్స్ రాష్ట్ర రాజకీయాల్లో దుమ్ముదుమారం రేకెత్తింది. ఈ నేపథ్యంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణలోకి తీసుకున్న అధిష్టానం కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు అని భారత రాష్ట్ర సమితి పేర్కొంది. అయితే గత కొంతకాలంగా బిఆర్ఎస్ తో విభేదిస్తున్న ఎమ్మెల్సీ కవిత తెలంగాణ జాగృతి తరఫున నిర్వహించే కార్యక్రమాలకే ఎక్కువగా పరిమితమయ్యారు. గతంలో పలు పరోక్ష విమర్శలు చేసిన ఎమ్మెల్సీ కవిత సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాజీ ఎంపీ సంతోష్ లపై తీవ్ర ఆరోపణలు చేశారు. కెసిఆర్ పై సిబిఐ విచారణ వరకు వచ్చిన పరిస్థితి పట్ల బి ఆర్ ఎస్ పార్టీ ఉంటే ఎంత? లేకపోతే ఎంత? అనే వ్యాఖ్యలను చేసిన కవిత బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ విధానంతో ఆమె విభేదించారు. పెద్ద సార్ జోలికి వచ్చాక ఎవరిని వదిలిపెట్టను.. నాపై సోషల్ మీడియాలో ట్రోల్ చేసే వారిని వదిలిపెట్టను.. కెసిఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారు అని పరోక్షంగా సంచలన వ్యాఖ్యాలను ఎమ్మెల్సీ కవిత..ఈ పరిణామాల నేపథ్యంలో ఆమెను పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నది. కాగా భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ టి రవీందర్ రావు పేరిట సస్పెండ్ ప్రకటనను పార్టీ విడుదల చేసింది.

### దసరా పండుగకు కవిత కొత్త పార్టీ..? ముందే చెప్పిన నేటిధాత్రి.




## అడుగడుగునా సామాన్యుడి పక్షం

పవన్‌కు బాబు, తనయుల శుభాకాంక్షలు



**అమరావతి,నేటిధాత్రి:** జనసేన అధినేత, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. పవన్‌ది అడుగడుగునా సామాన్యుడి పక్షం.. అణువణువునా సామాజిక స్పృహ.. మాటల్లో పదును.. చేతల్లో చేవ.. మాటకు కట్టుబడే తత్వం.. జన సైన్యానికి ధైర్యం.. రాజకీయాల్లో విలువలకు పట్టం.. అన్నీ కలిస్తే పవనిజం అని నమ్మే అభిమానులు, కార్యకర్తలు, ప్రజల దీవెనతో నిండు నూరేళ్లూ వర్ధిల్లాలి.. మరెన్నో విజయ శిఖరాలను అందుకోవాలి.పాలనలో, రాష్ట్రాభివృద్ధిలో మీ సహకారం మరువలేనిదని అన్నారు. వెండితెరపై అభిమానులను పవన్ కల్యాణ్ పవర్ స్టార్‌గా అలరించారని మంత్రి లోకేశ్ అన్నారు. జనహితమే అభిమతంగా రాజకీయాల్లో ప్రవేశించిన ఆయన పీపుల్ స్టార్‌గా ఎదిగారని కొనియాడారు. ప్రజల కోసం తగ్గుతారు.. ప్రజాస్వామ్యాన్ని గెలిపించేందుకు నెగ్గి తీరుతారని ప్రశంసించారు. సొంత తమ్ముడి కంటే ఎక్కువగా తనను పవన్ అభిమానిస్తారన్నారు. అండగా నిలుస్తున్న పవనన్నకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు అని లోకేశ్ పేర్కొన్నారు



## ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా

# సిబిఐకి నో

### తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్,నేటిధాత్రి:** కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ వాదించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు చేపడుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 7కి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీశ్‌రావు పేర్కొన్నారు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు- కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించనున్నట్లు- హైకోర్టుకు తెలిపారు. ఇప్పటివరకూ వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు. సీబీఐ విచారణ తర్వాత కేసీఆర్, హరీశ్‌రావులపై చర్యలు ఉంటాయని హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. కాగా, తదుపరి విచారణ వరకు వారిపై చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్ల విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

## అందుకే కఠిన నిర్ణయం

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శ్రవణ్



**హైదరాబాద్,నేటిధాత్రి:** బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేయడంపై పార్టీకి చెందిన మరో ఎమ్మెల్సీ

12 లో

## కన్నబిడ్డ కంటే పార్టీ శ్రేయస్సే ముఖ్యమని కేసీఆర్ చాటారు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్ ,నేటిధాత్రి:** కన్నబిడ్డ కంటే పార్టీ శ్రేయస్సే ముఖ్యమని కేసీ ఆర్

12 లో

## 5వేలమంది వీఆర్‌వోలకు నియామక పత్రాలు

### 5న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత



**హైదరాబాద్,నేటిధాత్రి:** నూతనంగా నియమితులైన 5వేల మంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేయనున్నట్టు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలియజేశారు. వీఆర్వోలకు నియామక పత్రాలను మాదాపూర్ లోని హైటెక్స్ లో 5వ తేదీ నాలుగు గంటలకు అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితర మంత్రులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లపై మంగళవారం సంబంధిత కార్యదర్శులు ఉన్నతాధికారులతో సి.ఎస్. టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి ఎంపికైన వీఆర్వోలు మధ్యాహ్నం రెండు గంటల లోపు హైటెక్స్ చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు- చేశామని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి దాదాపు 120 కి పైగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు- చేయాలని ఆర్.టి.సి ఎం.డి ని ఆదేశించారు. ఈ బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణను చేపట్టాలని సైబరాబాద్ కమిషనర్ ను ఆదేశించారు. టెలికాఫరెన్స్‌లో రోడ్లు భవనాలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రెవిన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఫైర్ సర్వీస్ డీజీ నాగిరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తనపై అపారమైన అభిమానం

హరీశ్‌రావుపై ఆరోపణలు.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఏమన్నారంటే..?



**హైదరాబాద్ ,నేటిధాత్రి:** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. హరీశ్‌రావుపై చేసిన ఆరోపణలు తనను షాక్‌కు గురి చేశాయన్నారు ఆర్ఎస్పీ. తాను బీఆర్ఎస్ పార్టీలో చేరి ఏడాది కాలం అయి ఉండొచ్చు. కానీ హరీశ్‌రావు సమయపాలన, ఓర్పు, స్నేహభావంతో పాటు ఆయన కృషి, ఆలోచన విధానాలపై తనకు అపారమైన అభిమానం ఏర్పడిందన్నారు. అధికార యంత్రాంగంలో కూడా చాలా మందికి ఈ లక్షణాలన్నీ లేవు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. అవినీతిమయమైన కాంగ్రెస్, బిజెపి కూటమి నుండి తెలంగాణను విముక్తి చేయడానికి సన్నద్ధం కావాల్సిన సమయం ఇది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## కవితది వారి కుటుంబ సమస్య

- ఆస్తుల పంపకంలో వచ్చిన తగాదాలు
- ఆమె సస్పెన్షన్‌పై మేం స్పించబోం
- కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదు
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరుల విమర్శలు




**హైదరాబాద్,నేటిధాత్రి:** భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ కావడంపై తాము స్పందించబోమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని చెప్పారు. ఆస్తులు, వాటాల్లో వారి మధ్య తగాదాలున్నాయని గతంలోనే తాను చెప్పినట్లు- గుర్తు చేశారు. ఆ తగాదాలే సస్పెన్షన్‌కు దారి తీసి ఉండొచ్చన్నారు. కొందరు కవిత వెనుక ఉన్నామన్నారు. మరికొందరు హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నామని చెబుతున్నారు. కానీ, మేం ప్రజల వెంట ఉన్నాం. మిగతా ఎవరి వెనకాల లేము. మేం ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. ప్రజలు మా వెంట ఉన్నారు. ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదని మహేశ్ కుమార్ గౌడ్

12 లో

## కాళేశ్వరం కూలింది...బీఆర్ఎస్ కుప్పకూలింది

- మూడు పిల్లర్లు కూలితే..ఇప్పుడు పార్టీ మూడు ముక్కలు
- సిబిఐకి ఆధారాలు ఇచ్చి రేవంత్ నిజాయితీ చాటాలి
- కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం అనకొండలు బయటపడ్డాయి
- బిజెపి ఎంపి లక్ష్మణ్ వ్యాఖ్య



**హైదరాబాద్,నేటిధాత్రి:** మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఆరెస్ కూలిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలిపోతే, బీఆర్ఎస్ మూడు ముక్కలు అయ్యిందని ఎద్దేవా చేశారు. అవినీతి పరులకు బీజేపీలో చోటులేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు విషయంలో కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. సీబీఐతో దర్యాప్తు చేయాలంటూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం విషయంలో 22 నెలల నుంచి

12 లో

## వరంగల్‌లో కీటెక్స్ ఉత్పత్తి ప్రారంభం



### మాజీ మంత్రి కేటీఆర్ హర్షం

**హైదరాబాద్ ,నేటిధాత్రి:** ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ కీటెక్స్ వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులోని కొత్త యూనిట్‌లో వాణిజ్య ఉత్పత్తిని అధికారికంగా ప్రారంభించింది. ఈ కీలక పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ పారిశ్రామిక ప్రగతిలో ఒక చారిత్రాత్మక ఘట్టమన్నారు.

ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా తన సంతోషాన్ని కేటీఆర్ పంచుకున్నారు. ఈ వార్త తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రపంచమంతా కరోనా మహమ్మారితో పోరాడుతున్న క్లిష్ట సమయంలో కీటెక్స్ అధినేత సాబు జాకబ్‌తో జరిపిన వాట్సాప్ చర్చలు తనకు ఇంకా గుర్తున్నాయన్నారు. కేరళ నుంచి కీటెక్స్‌ను తెలంగాణకు రప్పించడానికి చేసిన ప్రయత్నం అంతా ఇంకా తన కళ్ల ముందే కనిపిస్తుందన్నారు. కీటెక్స్‌తో వందలాది తెలంగాణ యువతకు ఉద్యోగాలు లభిస్తాయన్న తన నమ్మకం వృథా కాలేదన్నారు. వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించడంపై కీటెక్స్ యాజమాన్యానికి, ఉద్యోగులకు కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మైలురాళ్లను అందుకోవాలని ఆకాంక్షించారు.

కేసీఆర్ దార్శనికతకు దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్ పార్క్ అయిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ నిలువుటద్దం అని కేటీఆర్ అన్నారు. తమ బీఆర్ఎస్ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, కేసీఆర్ నాయకత్వం, అవినీతిరహిత పాలనతోనే కీటెక్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ తెలంగాణకు తరలివచ్చిందని, రాబోయే రోజుల్లో తెలంగాణ ఆర్థిక ప్రగతిలో కీటెక్స్ కీలక పాత్ర పోషిస్తుందన్న ఆశాభావాన్ని కేటీఆర్ వ్యక్తం చేశారు.

### కీటెక్స్ వరంగల్ యూనిట్ వివరాలు

ప్రపంచంలోని అతిపెద్ద పిల్లల వస్త్రాల తయారీ సంస్థలలో కేరళకు చెందిన కీటెక్స్ గార్మెంట్స్ ఒకటి. వరంగల్‌లో కొత్తగా ప్రారంభమైన ఈ యూనిట్ తో రోజుకు 1.1 మిలియన్ (11 లక్షల) పిల్లల రెడీమేడ్ వస్త్రాలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ప్రస్తుతం అమెరికా మార్కెట్‌పై ఎక్కువగా ఆధారపడిన కీటెక్స్ ఈ వరంగల్ యూనిట్ తో త్వరలోనే యూకే, రష్యా వంటి కొత్త మార్కెట్లలోకి ప్రవేశించి తన వ్యాపారాన్ని విస్తరించాలని భావిస్తుంది.

ఇప్పటికే కంపెనీ హైదరాబాద్ సమీపంలోని సీతారాంపూర్‌లో తన రెండవ భారీ యూనిట్‌కు శంకుస్థాపన చేసింది. దీని ఉత్పత్తి సామర్థ్యం కూడా దాదాపు వరంగల్ యూనిట్‌కు సమానంగా ఉండనుంది

# నేటిధాత్రి జిల్లాల అనుబంధం

3-09-2025 బుధవారం

# మహిళను హత్య చేసి నీటి కుంటలో పడేసిన గుర్తుతెలియని దుండగులు

**మరిపెడ నేటిధాత్రి**

మరిపెడ మండలంలో పురుషోత్తమ గూడెం శివారు మహిళను గుర్తుతెలియని దుండగులు గొంతు కోసి హత్య చేసి నీటి కుంటలో పడేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది వివరాలలోకి వెళ్తే మృతి చెందిన మహిళ ఉల్లే పల్లి గ్రామానికి చెందిన బంటు వెంకమ్మ భర్త లింగయ్య 45 గా స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి చేరుకొని గుర్తించి కుటుంబ సభ్యులు బంటు వెంకమ్మ నే అని నిర్ధారించి వెంకమ్మ సోమవారం బ్యాంకు పని నిమిత్తం మరిపెడ మండల కేంద్రానికి వచ్చారని తర్వాత మళ్లీ ఇంటికి రాలేదని కుమారుడు కుటుంబ సభ్యులు రాత్రి మొత్తం గ్రామంలో వెతికామని కానీ ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఉదయం మర్నాడు వెతుకుదామని అనుకునే లోపే ఇలా చూడాల్సి వస్తుందని అనుకోలేదని కుమారుడు బంటు నరేష్ విలపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటమ్మకు ఒక కుమార్తె కుమారుడు భర్త ఉన్నట్లు కుటుంబీకులు తెలిపారు. స్థానిక సిఐ రాజ్ కుమార్ గౌడ్, ఎస్సై బోలగాని సతీష్ గౌడ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.







▶▶కాళేశ్వరం పై కాంగ్రెస్,బీజేపీ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు.

▶▶కెసిఆర్ పై విచారణ అంటే తెలంగాణ రైతంగాన్ని అవమానించినట్లే.

▶▶రంగారెడ్డి జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి

# యూరియా కోసం

# ధర్నా అడ్డుకున్న పోలీసులు

**చేవెళ్ల, నేటిధాత్రి:**

యూరియా బస్తాలు లేక రైతులు అల్లాడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ డీసీఎంఎస్ ఛైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేశమొల్ల ఆంజనేయులు అన్నారు. యూరియా కొరతను తీర్చాలని మంగళవారం చేవెళ్ల మండలకేంద్రంలో నియోజకవర్గ బిఆరెస్ నాయకులు బీజాపూర్ జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా చేసి, నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేసే ప్రయత్నాన్ని పోలీసులు భగ్నం చేశారు. బిఆరెస్ నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కొరుతతో రైతులు సొసైటీల వద్ద పడిగాపులు కాస్తుంటే పాలకులు కొరత లేదని చెప్పడం విడ్డూరమన్నారు. పదేళ్లలో లేని ఎరువుల కొరత ఇప్పుడు ఎందుకు వచ్చింది? అని ప్రశ్నించారు. వర్షంలో తడుస్తూ, అర్ధరాత్రులు ఎరువుల కోసం మహిళా రైతులు రోడ్ల మీద నిలబడి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కొరతకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు అరిగోస పడుతున్నారన్నారు. సకాలంలో రైతుబంధు అందక ఎరువులు లేక అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఏ సమయంలో ఏమీ కావాలో అవగాహన లేక ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు. అబద్దాల మాటలు, తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. రైతులకు యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేశారు.

## ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక అంతాతప్పుల తడక

పట్లోళ్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక అంతాతప్పుల తడకగా ఉన్నదని విమర్శించారు.కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఓర్వలేక కాంగ్రెస్,బీజేపీ ప్రభుత్వాలు కుట్రపన్నుతున్నాయని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టుల నీటిని ఆంధ్రప్రదేశ్ కు తరలించడానికి చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి,కేంద్రంలోని నరేంద్రమోదీ దగా చేస్తున్నారని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి అప్పగించే కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.కేసీఆర్ ను బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు.రోజుకో మాటతో కమిషన్ల పేరిట రాజకీయం చేస్తున్నారనిధ్వజమెత్తారు..కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు గర్వకారణమని,గోదావరి జలాలను ఎత్తిపోసి లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన చరిత్ర కెసిఆర్ గారిది అన్నారు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ పై ఎన్ని కుట్రలు చేసిన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**కొడిమ్యాల (నేటి ధాత్రి):**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో తిర్మలాపూర్ గ్రామం ముదిరాజ్ సంఘం సభ్యులు నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నందిరవేణి మల్లేశం, ఉపాధ్యక్షుడిగా బసవని శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గోముఖి కొరకు నగదు అందజేత

**గణపురం నేటిధాత్రి**

గణపురం మండల కేంద్రానికి చెందిన శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో కార్తీకమాసంలో నవగ్రహ శివలింగ ప్రతిష్టాపన పూజ కార్యక్రమం జరగనున్నట్లు కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గణపురం మండలం కేంద్రానికి చెందిన యాంసాని రమాదేవి రాజన్న దంపతులు ఆలయంలో ప్రతిష్టాపన జరగనున్న శివలింగానికి నిత్య అభిషేకానికి అవసరమైన గోముఖి కొరకు 6.000 రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులకి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితర భక్తులు పాల్గొన్నారు





# రైతులు పంటల సాగును నమోదు చేసుకోవాలి

▶▶మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్

**చేవెళ్ల, నేటిధాత్రి:**

పంట నామోదు కార్యక్రమం ప్రారంభమైందని చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేవెళ్ల మండల పరిధిలోని రైతులందరూ తమ పోలంలో సాగు చేస్తున్న పంట వివరాలు నమోదు చేసుకోవటానికి తమ క్లస్టర్ ఏఈవోని సంప్రదించాలని అన్నారు. పంట నామోదు తప్పనిసరిగా చేసుకోవాలని అన్నారు. పంట నమోదు అనేది రైతు భరోసాకి తప్పనిసరి చేసినందున రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలన్నారు. అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనప్పుడు, పంట నష్టం వాటిల్లినప్పుడు, ప్రభుత్వం ఆదుకోవాలన్నా, పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్నా, మద్దతు ధర లభించాలన్నా ఈ-పంట సమాచారం తప్పనిసరి కాబట్టి రైతులు తాము సాగు చేసిన పంటల వివరాలను వ్యవసాయధికారుల వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇతర ప్రభుత్వ పథకాలు అందాలంటే పంట నమోదు తప్పనిసరి అన్నారు. పంట నమోదుకు ఆఖరి తేదీ అక్టోబర్ 25 లోపు రైతులందరూ పంట నమోదు చెసుకోవాలని తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో




**వీణవంక, (కరీంనగర్ జిల్లా):** నేటి ధాత్రి :కాళ్లేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై నిరసనగా బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసనలో భాగంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం వీణవంక మండల కేంద్రంలో జమ్మికుంట నుండి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారి పై బి ఆర్ఎస్ నాయకులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. సీఎం డౌన్ డౌన్, వాడెవ్వడు వీడెవ్వడు కేసీఆర్ కిఅడ్డు ఎవడు, నినాదం చేస్తూ కెసిఆర్ మీద సిబిఐ ఎంక్వాయిరీ , సిగ్గుచేటు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసీఆర్ ని బధనం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాళ్లేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోనివి సృష్టించి ఘోష్ కమిషన్ల పేరిట కెసిఆర్ ఆనవాళు లేకుండా చేద్దామని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తుందని ఎన్ని ప్రయత్నాలు చేసినా తెలంగాణ ప్రజల నుంచి కెసిఆర్ ని దూరం చేయడం ఎవరి తరం కాదని అన్నారు. కాళ్లేశ్వరం ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు నీళ్లు అందించిన ఘనత కేసీఆర్ ది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళ్లేశ్వరం మీద వేసింది బీసీ ఘోష్ కమిషన్ కాదని పీసీసీ కమిషన్ అని అన్నారు. వ్యవసాయాన్ని దండగ అన్న పదం నుంచి పండగల మార్చారని కొనియ్యడారు . కెసిఆర్ మీద ఎన్ని ఎంక్వయిరీలు వేసినా చివరకు న్యాయమే గెలుస్తుందని అన్నారు. ప్రభుత్వానికి కనీసం రైతులకు యూరియా ఇవ్వడం కూడా సాధ్యం కావడంలేదని అన్నారు. ఒక యూరియా బస్తా కోసం రోజుల తరబడి రైతన్నలు ఎదురుచూడాల్సిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని అన్నారు. రైతులకు సరిపడే యూరియాతో పాటు రైతు భరోసా, బోనస్ తో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు వెంటనే యూరియా పూర్తిస్థాయిలో అందించాల ంటూ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ విజయ్ భాస్కర్, వాల్ల బాలకిషన్ రావు, మాడ సాధవరెడ్డి,మూసి పట్ల తిరుపతి రెడ్డి, కామెడీ శ్రీనివాస్ రెడ్డి,నీల కుమారస్వామి, తాళ్ళ పల్లి మహేష్ గౌడ్, అడిగోపుల సత్యనారాయణ, రాజ్ కుమార్,సుధాకర్, గిరిబాబు,ఎండి యాసిన్, పోతుల నర్సియ్య , రాయిశెట్టి లత, మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జహీరాబాద్-బీదర్ రోడ్డుపై బురద బీభత్సం

**జహీరాబాద్ నేటిధాత్రి:**

జహీరాబాద్-బీదర్ అల్గోల్ రహదారి బురదమయంగా మారి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. అధికారులు మట్టి వేసి వదిలేయడంతో వర్షాలకు రోడ్డుపై బురద పేరుకుపోయింది. దీంతో వాహనాలు ఇరుక్కుపోవడం, ప్రజలు జారిపడటం వంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సమస్యను నివారించడంలో అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు, ఈ విషయంపై ఉద్యమాలకు సిద్ధమవుతున్నట్లు హెచ్చరించారు.





# స్థానిక పోరుకు వేళాయె

▶▶ఇప్పటికే జీపీల ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల తొలుతఇ జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఉంటాయని ప్రచారం ఎన్నికల సంఘం నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ

▶▶ఎన్నికల సంఘం వైపు చూపు..

**జహీరాబాద్ నేటి ధాత్రి:**

గ్రామపంచాయతీ ఎన్నికలు 2019లో జరగగా, గత ఏడాది ఫిబ్రవరి 2వ తేదీన పాలకవర్గాల గడువు ముగిసింది. ఇక జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు అదే ఏడాది మే నెలలో నిర్వహిస్తే 2024 జూన్‌తో పాలకవర్గాల గడువు తీరింది. అప్పటి నుంచి గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతోంది. కానీ ప్రత్యేకాధికారులు పట్టించుకోకపోవడంతో పాలన కుంటుపడడం, నిధుల కూడా అంతంత మాత్రంగానే వస్తుండడంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు.

## అదిగో ఇదిగో అంటూ..

ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు త్వరలోనే జరుగుతాయంటూ హడావుడి చేయడం.. ఆపై మరుగున పడడం సాధారణమైంది. గత ఐదారు నెలలుగా నేడో, రేపో నోటిఫికేషన్ వస్తుందని ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా సంకేతాలిచ్చారు. మాజీ ప్రజాప్రతినిధులు, నేతలతో సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన నియోజకవర్గాల వారీగా సమావేశాలు సైతం పూర్తిచేశారు. అయితే కులగణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వ నిర్ణయంతో ఎన్నికలు ఎప్పుడు నిర్వహించేది తేలక ఆశావహులు కూడా స్తబ్దుగా ఉండిపోయారు.

## కోర్టు తీర్పుతో మళ్లీ..

ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు తీర్పు ఇవ్వడంతో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. సెప్టెంబర్ 30కల్లా స్థానిక సంస్థల్లో పాలకవర్గాలు కొలువుదీరాలని తీర్పు వెలువడింది. జిల్లాలోని 571 గ్రామపంచాయతీల్లో 5,214 వార్డులు, అంతేసంఖ్యలో పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. ప్రస్తుతం 3,146 బ్యాలెట్ బాక్స్‌లు అందుబాటులో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పోలింగ్ రెండు విడతల్లో నిర్వహించే అవకాశం ఉండడంతో 2,607 బాక్స్‌లు సరిపోతాయి. మిగతావి రిజర్వ్‌గా భద్ర పరుస్తారు. ఇక జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో 1,572 పోలింగ్ కేంద్రాలను గుర్తించి, 3,150 బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేశారు. అలాగే, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని ఎంపిక చేయాలని కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించడంతో 10,330 మంది అవసరమని ఇప్పటికే తేల్చారు.

## వచ్చే నెలలో ఎన్నికల సందడి!

స్థానిక సంస్థలకు ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. హైదరాబాద్‌లో శనివారం సమావేశమైన కేబినెట్ స్థానిక ఎన్నికలకు ఆమోదం తెలుపుతూ ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. ఈనెల 28న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయగా.. జిల్లా ఎన్నికల అధికారి, ఎంపీడీఓల ఆధ్వర్యాన పార్టీ నాయకులతో సమావేశాలు నిర్వహించారు. వార్డుల విభజనపైనా అభ్యంతరాలు స్వీకరించారు. అభ్యంతరాల పరిశీలన, పరిష్కారం అనంతరం వచ్చేనెల 2న ఓటర్ల తుదిజాబితా విడుదల కానుంది. ఎన్నికల సంఘం ప్రస్తుతం జీపీల వారీగా ఓటర్ల జాబితా విడుదల చేయడంతో తొలుత పంచాయతీ ఎన్నికలే జరుగుతాయని భావించారు. కానీ మొదట జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించి, ఆతర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారని తెలుస్తోంది. మంత్రి మండలి లేఖ ఆధారంగా ఎన్నికల సంఘం ఏ ఎన్నికలకు, ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల చేస్తుందోనన్న ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
3-09-2025 బుధవారం



## మహాఅన్నదాన కార్యక్రమంలో పెండెం రామానంద్

నర్సంపేట,నేటిధాత్రి:

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నర్సంపేట పట్టణానికి చెందిన పలు వార్డుల్లో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పలు మహానదాన వితరణ కార్యక్రమాలను ప్రారంబించారు.ముందుగా ఆయా గణనాధులను స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్,పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదాసి రవి,పంబి వంశీకృష్ణ,గంధం నరేందర్,పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవి కుమార్, చిప్ప నాగ,నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్,పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్,పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్,చెన్నబోయిన సాయి శ్రావణ్ దాస్, తదితరులు పాల్గొన్నారు.



# అమరదామాన్ని సందర్శించిన బిట్స్ పాఠశాల విద్యార్థులు

**పోరాటాయోధుల చరిత్ర విద్యార్థులకు వివరించిన ప్రిన్సిపాల్ యుగేందర్**

పరకాల, నేటిధాత్రి

పట్టణంలోని బిట్స్ పాఠశాల ప్రిన్సిపల్ పింది యుగంధర్ ఆధ్వర్యంలో విద్యారులు అమరధామాన్ని సదర్శించారు.ప్రిన్సిపాల్ దగ్గరికి విద్యార్థులను తీసుకెళ్లి అక్కడ చరిత్రను వివరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిజం పరిపాలనకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం బానిసత్వ విముక్తి కోసం సాగిన స్వేచ్ఛ స్వతంత్ర పోరాటంలో పరకాలలో జరిగిన సంఘటనను ఆయన వివరించారు.మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థల ప్రజలకు నిజాం చెర నుండి విముక్తి లభించలేదని దీనితో అన్ని వర్గాల ప్రజలు అగ్రావేశాలతో ఉద్యమానికి నడుంబిగించారని అందులో భాగంగా నిజాంకు వ్యతిరేకంగా పోరాటాల పురిటి గడ్డైన పరకాలలో వేలమంది ప్రజలు పెద్ద ఎత్తున ఊరేగింపు చేపట్టారని దీనిని జీర్ణించుకోలేని నిజాం పోలీసులు ప్రజలపై కాల్పులు జరిపి చాలామందిని కాల్చి చంపారని అది జరిగి నేటికీ 78 ఏళ్ల పూర్తయిందని వారు త్యాగాలకు గుర్తుగా మన పరకాలలో ఈ అమరవీరుల మైదాన ప్రాంతంలో అమరధామం ఏర్పాటుచేశారని విద్యార్థులకు వివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు అండగా ఉంటా చల్లా ధర్మారెడ్డి



నడికూడ, నేటిధాత్రి:

మండలంలోని వరికోలు, నార్లపూర్,చర్లపల్లి గ్రామాలలో ఇటీవలే మృతిచెందిన గుండెకారి జమున,దొగ్గెల శ్రావణ్ కుమార్(లెనిన్),దొగ్గెల కొమురయ్య,ఓరుగంటి లచ్చమ్మ,బయ్య తిరుపతి, చెక్క శంకరయ్య,చెక్క రాజమ్మ,దైనంపల్లి మల్లయ్య,ఈర్ల పెద్దులు, చేపూరి కొమురయ్య,కొత్తపల్లి కరుణ,నందికొండ కౌసల్య కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలవమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం వారి మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామరాజ్యం తలపించేలా వైఎస్ఆర్ పాలన



**▸▸టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్**

**▸▸కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు**

**నర్సంపేట, నేటిధాత్రి:**ప్రజా సంక్షేమమే ప్రధాన ఎజెండాగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి దేశంలోనే గుర్తింపు పొందుతూ రామరాజ్యం తలపించేలా దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన చేశారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు సభ్యులు పెండెం రామానంద్ తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ 16వ వర్ధంతి సందర్భంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ నాయకులతో కలిసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పెండెం రామానంద్ గారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు,అవసరాలను తెలుసుకున్న నేత అని పేర్కొన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతుల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచారని తెలిపారు. పేద ప్రజలు,విద్యార్థుల కోసం ఆరోగ్య శ్రీ పథకం,ఫీజు రియంబర్స్మెంట్ పథకాలను ప్రవేశపెట్టి చిరస్మరణీయుడయ్యారని కొనియాడారు. వైఎస్ఆర్ పాలన సంక్షేమమే ప్రధాన ఎజెండా గా కార్యకర్తలే సైనికులుగా కాంగ్రెస్ పార్టీయే ప్రాణంగా పని చేసిన గొప్ప నాయకుడు అని రామానంద్ గుర్తుకు చేశారు. దివంగత డాక్టర్ వైయస్సార్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలే నేటికీ కొనసాగుతున్నాయని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి రవి,నర్సంపేట మండలం అధ్యక్షులు కత్తి కిరణ్, నర్సంపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి, పంబి వంశీకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ డక్క శ్రీను,నర్సంపేట పట్టణ కార్యదర్శి చిప్ప నాగ,నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు ధోని కీర్తన, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, గజ్జి రాజు, లక్కాసు రమేష్, నాగేల్లి సారంగం, పొన్నం నరసింహారెడ్డి, కొప్పు అశోక్, బాణాల శ్రీను, మెరుగు కిరణ్, మహిళ నాయకురాలు హసీనా, గాజుల రమేష్, గండు గిరి, బిట్ల మనోహర్, పాతార బోయిన చంద్ర మొగిలి, మేడం కుమార్, ఎండి సర్వర్, దేశీ సాయి పటేల్, కాంగ్రెస్,మహిళా,యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను పూర్తిగా తుడిచిపెట్టేస్తారు

**▸▸కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన అవినీతి, అక్రమాలు, దోపిడీల పై విచారణ జరపాలని సిబిఐ కి కేసు ఇస్తున్నామని అసెంబ్లీ లో సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రకటించాగానే**

**▸▸లిక్కర్ రాని కవిత సస్పెండ్ ద్వారా తెరపైకి డైవర్షన్ పాలిటిక్స్ తీసుకోచ్చిన అధినేత కెసిఆర్.**

**▸▸ఈ డైవర్షన్ పాలిటిక్స్ ద్వారా తెలంగాణ ప్రజలను మళ్ళీ మోసం చేయలేరని అంటున్న వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బర్ల సహదేవ్**

వర్ధన్నపేట (నేటిధాత్రి):

గంపగుత్తగా తెలంగాణ రాష్ట్ర ఆదాయాన్ని కల్వకుంట్ల కుటుంబం లక్షల కోట్ల ప్రజాధనాన్ని కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా గుంట నక్కల దోచుకొని దాచుకొని ఆ అవినీతి దోపిడీ దొంగతనాలను పిసి గోష్ కమిషన్ ద్వారా అసెంబ్లీ సాక్షిగా బయటపెట్టేసరికి ఏం చేయాలో అర్థం కాక లిక్కర్ రానిని తెరపైకి తీసుకువచ్చి మళ్ళీ ఎవరిని మోసం చేయాలని చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రానికి మీ కల్వకుంట్ల కుటుంబం ద్వారా చాలా తీరని అన్యాయం జరిగింది. ఎన్నో అవినీతి అక్రమాలు ఎక్కడ చూసినా కమిషన్లు పదేళ్లు మీకు తెలంగాణ ప్రజలు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తినేయడమే కాకుండా లక్షల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేశారు. మీ కల్వకుంట్ల కుటుంబం బండారం బయట పడేసరికి వాళ్లు మోసం చేశారు వీళ్ళు మోసం చేశారు అని నువ్వు అనడం మరునాడు నిన్న మీ అధినేత సస్పెండ్ చేయడం ఇదంతా సినిమా లా అనిపిస్తుంది స్క్రిప్ట్ ముందే రాయడం జరిగింది.కేసీఆర్ కాలేశ్వరం స్కామ్ కేటీఆర్ ఫోన్ టాపింగ్, ఈ రేసింగ్ స్కామ్, కవిత ఢిల్లీ లో లిక్కర్ స్కాం,సంతోష్ కుమార్ హరితహారం లో స్కామ్ హరీష్ రావు దండాలు సెటిల్మెంట్ ఇరిగేషన్ అక్రమాలు ఇలా ఒక్కొక్కరు ఒక్కో స్కాం ద్వారా ఒక్కో కమిషన్ల ద్వారా తెలంగాణ రాష్ట్ర ఆదాయాన్ని నలుమూలల ధ్వంసం చేశారు. బిఆర్ఎస్ పార్టీ అంటేనే తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో బిఆర్ఎస్ పార్టీని నామరూపల్లెకుండా చేయడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. నేడు తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వన్ని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజలకి సంక్షేమ పథకాలను అందిస్తుంది.



## వివేకానంద కాలనీలో అన్నదాన వితరణ

నర్సంపేట, నేటిధాత్రి:

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో పదో వార్డు వివేకానంద కాలనీలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో బాగంగా వివేకానంద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన గణేష్ మండపంలో మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం సబ్బని లావణ్య రాజేందర్ కుటుంబ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ హాజరై స్థానికులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహాఅన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంబిoచారు. ఈ కార్యక్రమంలో వివేకానంద కాలనీ అధ్యక్షులు మేడవరపు కమలాకర్ రావు, ఉత్సవ కమిటీ కన్వీనర్ మోతే ఇంద్రసేనారెడ్డి, కోశాధికారి బాదాం రంజిత్, సాంస్కృతిక విభాగం ముఖ్య కార్యదర్శి పాషికంటి రమేష్,కో కన్వీనర్లు దార గణేష్, దేవులపల్లి సతీష్, పబ్బతి శ్రీనివాస్, రాంబాబు, రవిందర్,ప్రవీణ్, గుర్రం నరేందర్, కందాల సత్యనారాయణ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.





## కొయ్యాడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి



**▸▸అనంతరం సాయుదపోరాట యోధులకు నివాళులు అర్పించిన నాయకులు**

పరకాల, నేటిధాత్రి

పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రక్కల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి లు రాజశేఖర్ రెడ్డికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలందరికీ గుండెల్లో నిలిచిన నాయకుడు ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషిచేసి ఈరోజు దేశంలోనే ఎవరూ చేయలేని విధంగా ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన మహా గొప్ప నేత ఆరోగ్యశ్రీ కార్డుతో దేశంలోనే గొప్ప పేరుగాంచిన మహా నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీని ఉమ్మడి రాష్ట్రంలో అత్యధిక ఎంపీ లోని గెలిపించుకొని దేశంలో కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ నాయకత్వంలో అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించినటువంటి మహానాయకుడని నాటి నుంచి నేటి వరకు రాజశేఖర్ రెడ్డి గుర్తులు ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నాయని అన్నారు.ఆ మహనీయుడు మన మధ్యలో లేకపోవడం బాధాకరమని కొయ్యడ శ్రీనివాస్ అన్నారు.సెప్టెంబర్ 2 తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన తెలంగాణ అమరవీరులకు,పరకాల అమరవీరులకు వర్గాల అమరధామంలో వారిని స్మరిస్తూ నివాళులర్పించడం జరిగింది.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పరకాల ప్రాంతంలో పెద్ద ఎత్తున జాతీయ జెండాలు పట్టుకుని పరకాల ప్రాంతంలో తిరుగుతున్న వారిని నిజాం ప్రజకారులు కాల్పులు జరిపి ఎంతో మందిని చిత్రహింసల గురిచేసి మహిళలు వృద్ధులు చిన్నపిల్లలను చూడకుంట విచక్షణ రహితంగా కాల్పులు జరిపి నటువంటి రజాకారులను ఎదిరించి పోరాడిన మహనీయులను స్మరిస్తూ తెలంగాణ కోసం పరకాల ప్రాంతానికి చెందిన అమరులు ప్రాణ త్యాగం చేసిన వారిని గుర్తుంచుకొని వారికి స్మరించడం జరిగింది కొయ్యడ శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు చిన్నల గునాథ్,ఒంటేరు రామ్మూర్తి,పోరండ్ల సంతోష్,మడికొండ సంపత్,మెరుగు శ్రీశైలం గౌడ్,పసుల రమేష్,దుబాస్ వెంకటస్వామి,పాడి ప్రతాప్ రెడ్డి,సదానందం గౌడ్,బొచ్చు బాబు,నల్లల అనిల్,ఒంటేరు శ్రావణ్ కుమార్,పాలకుర్తి శ్రీనివాస్,బొచ్చు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదిన సందర్బంగా రక్తదానం చేసిన దొమ్మటి శ్రీను

పరకాల నేటిధాత్రి

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన సందర్బంగా పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో మల్లక్కపేట గ్రామానికి చెందిన దొమ్మటి శ్రీనివాస్ తనవంతుగా రక్తదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ దావాఖానా సూపరింటెంట్ గౌతమ్ చౌహన్, ఆర్ఎంఓ బాలకృష్ణ,గ్రామ అధ్యక్షులు మామూనూరి రాజు,మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ,దొమ్మటి మల్లయ్య,బయ్యా మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



## అతిథి అధ్యాపక నియమాకానికి దరఖాస్తుల ఆహ్వానం

**▸▸4వ తేదీన దరఖాస్తులు స్వీకరణ,6వ తేదీన ఇంటర్వ్యూ నిర్వహణ**

పరకాల నేటిధాత్రి

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025,26 విద్యా సంవత్సరానికి గాను ఆతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బేతి సంతోష్ కుమార్ తెలిపారు.విద్యాశాఖా కమీషనర్ ఆదేశాల మేరకు బోటనీ విభాగంలో 1,మరియు మాథెమాటిక్స్ విభాగంలో కి గాను ఆతిథి అధ్యాపక నియామకానికి దరఖాస్తులు స్వీకరించటం జరుగుతుందని,సంబందిత సబ్జెక్టులో 55శాతం మార్కులు (ఎస్సి,ఎస్టీ అభ్యర్థులు 50శాతం మార్కులు)కలిగి ఉంటే ధరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.పిహెచ్డి,నెట్,సెట్ అర్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది తెలిపారు.దరఖాస్తులు ఈ నెల 04 సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని ఇంటర్వ్యూలు 6వ తేదీ ఉదయం నిర్వహించడం జరుగుతుందని అర్హులైన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరుకావాలని తెలిపారు. సమాచారం కోసం 9951535357 గల నెంబర్ ను సంప్రదించాలని కోరారు.



## 1వ వార్డులో ఘనంగా వైస్సార్ వర్ధంతి

పరకాల నేటిధాత్రి

దివంగత నేత స్వర్గీయ.డాక్టర్. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్బంగా మున్సిపల్ పరిధి ఒకటో వార్డులోని సీఎస్ఐ అంబేద్కర్ సెంటర్లో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,సమన్వయ కమిటీ సభ్యులు,ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో వైస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా మడికొండ సంపత్ కుమార్ మరియు పలువురు పూలవమాలలు వేసి,నివాళులు అర్పించారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టి మొదటి సంతకం రైతులకు ఉచిత విద్యుత్ పథకం ప్రవేశపెట్టి రైతు బాంధవుడు అయ్యాడని, పేదలకు సరైన వైద్యం అందాలని ఆరోగ్య శ్రీ,ఆపదలో ఉన్నవారికోసం 108,పేదలకు 2రూపాయలకే రేషన్ బియ్యం, విద్యార్థుల భవిషత్తు బాగుపడాలని,ఉన్నత చదువులు చదవాలని ఫీజు రీయేంబర్స్ మెంట్ పథకం, వికలాంగులకు పెన్షన్ పెంపు, గుండె జబ్బులున్న చిన్నారులకు ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్యం,ప్రజల సమస్యలు పరిష్కారం కోసం రచ్చబండ కార్యక్రమం ఇలాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో దేవుడయ్యాడని మడికొండ సంపత్ కుమార్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్.మడికొండ శ్రీను,ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్,నాయకులు బొచ్చు రవి,బొచ్చు జితేందర్,ఒంటేరు సారయ్య,బొచ్చు అనిల్,బొచ్చు రాజు,బొచ్చు వినయ్,బొచ్చు శంకర్,జూపాక కిషన్,దుబాసి మధు,మద్దెలభద్రయ్య,దుబాసి దామోదర్,కళ్యాణి,ప్రమీల,మేకల వినయ్,ఒంటెరు సాగర్, మడికొండ ఆగయ్య,బొగ్గుల బాబు,సాంబయ్య,మడికొండ నవీన్,కీర్తి నర్సింగం,అజీమ్, బొచ్చు సది,కోడెపాక రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# సొంతింటి కల నెరవేరేనా!

- పెరిగిన నిర్మాణ సామాగ్రి ధరలు
- బేస్మిట్ లెవెల్ కే రెండు లక్షలు దాటుతున్న పరిస్థితి!
- నేటికీ అందని ఉచిత ఇసుక!

**జహీరాబాద్ నేటిధాత్రి:**

ఝరాసంగం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మించుకుంటే సొంత ఇంటి కల నెరవేరడం ఖాయమని, అవసరమైతే లబ్దిదారులపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తామని ఎన్నికల ముందు చెప్పిన మాటలు ప్రచారానికే పరిమితమవుతున్నాయనే ఆరోపణలు మండల వ్యాప్తంగా విస్తారంగా వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులు ప్రారంభమై రెండు నెలలు దాటుతున్నా ఇప్పటి వరకు ప్రభుత్వం అందిస్తామన్న ఉచిత ఇసుక అందలేదు. మండలానికి 583 ఇందిరమ్మ గృహాలు మంజూరు కాగా ఇప్పటి వరకు 380 ఇండ్ల పనులు ప్రారంభమయ్యాయి.

### పెరిగిన నిర్మాణ సామాగ్రి ధరలు

విస్తారంగా కురుస్తున్న వర్షాల ప్రభావం వల్ల ఓవైపు ఇసుక, మరోవైపు కంకర, సిమెంట్, స్టీల్ ధరలు మూడింతలు పెరగడంతో ఇందిరమ్మ లబ్దిదారులు ఆర్థిక భారంతో సతమతమవుతున్నారు. దీంతో ఇండ్ల నిర్మాణ పనులలో వేగం తగ్గింది. ప్రభుత్వం ఇందిరమ్మ లబ్దిదారులకు ఉచిత ఇసుక పంపిణీ చేస్తామని చెప్పినా నేటి వరకు అందలేదు. కేసం ఇప్పుడైనా ఉచితంగా అందితే కొంతమేర భారం తగ్గుతుందని లబ్దిదారులు వాపోతున్నారు. మరో వైపు ఉన్నత అధికారుల నుంచి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని లబ్దిదారులకు ఒత్తిళ్లు రావడంతో ఎం చేయాలో తోచని పరిస్థితులు నెలకొంటున్నాయని వాపోతున్నారు. ఒకానొక దశలో అధికారులు లబ్దిదారులకు చేతులు జోడించి తమకు పైనుంచి వస్తున్న ఒత్తిళ్లను అర్థం చేసుకోవాలని వేడుకొంటున్నారు. బేసిమెట్టంలో బిల్లుల చెల్లింపులో ఇబ్బందులు పడాల్సి వస్తుందని స్పష్టం చేస్తున్న పరిస్థితులు నెలకొంటాయని పేర్కొంటున్నారు. దీంతో లబ్దిదారులు ఏం చేయాలేక పెరిగిన ధరలతో అనుకున్న అంచనా కంటే అధికంగా ఖర్చులు అవుతున్నాయని ఏం చేయాలో అర్థం కావడంలేదని అధికారులకు లబ్దిదారులు మొరపెట్టుకుంటున్నారు.

### ఉచిత ఇసుక సరఫరా అయ్యేనా !

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తామని తెలిపినా ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభమై రెండు నెలలు గడిచినా నేటికీ ఆ ప్రక్రియ ప్రారంభమే కాలేదని లబ్దిదారులు వాపోతున్నారు. ఉచిత ఇసుక సరఫరా కోసం ఆనేడి మండల స్థాయిలో తహశీల్దార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి అక్కడి నుండి మండలంలోని వివిధ గ్రామాలకు సరఫరా చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కానీ ఆ ప్రక్రియ నేటికీ ప్రారంభం కాకపోవడంతో లబ్దిదారులు నిరాశ చెందుతున్నారు. దీంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రశ్నార్థకంగా మారాయి. కొందరు లబ్దిదారులు మొదటి బిల్లుతో బేస్మెంట్ వరకు పనులు చేసి నిలిపివేస్తే, మరికొందరు పిల్లర్లను నిర్మించి పనులను అక్కడే నిలుపుదల చేసిన పరిస్థితులు నెలకొన్నాయి.

### త్వరలో ఉచిత ఇసుక అందజేస్తాం ఎంపీడీఓ, మంజుల, ఝరాసంగం

ఇందిరమ్మ అబ్దిదారులకు త్వరలో ఉచిత ఇసుక అందించే





ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే పంచాయతీ కార్యదర్శుల నుండి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వివరాలు సేకరించాం. దీని ప్రకారం ప్రభుత్వ నిర్ణయం మేరకు ఒక్కొక్క ఇందిరమ్మ ఇంటికి 40 టన్నుల ఉచిత ఇసుక అందిచే విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్నాం.

## కాట్రియాల గ్రామంలో శ్రావణ్ కుమార్ మృతి



▶▶ యూత్ కాంగ్రెస్ నేత రమేష్ చారి పరామర్శ

**రామాయంపేట సెప్టెంబర్ 2 నేటి ధాత్రి**

కాట్రియాల గ్రామానికి చెందిన కట్ట శ్రావణ్ కుమార్ (25) అనారోగ్యంతో నాలుగు నెలలుగా హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున 1 గంట సమయంలో మృతి చెందాడు. గతంలోనే తండ్రి మరణించడంతో తల్లి నర్సవ్వ, తమ్ముడు శివతో కలిసి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబం తీవ్ర కష్టాలు ఎదుర్కొంటోంది. శ్రావణ్ అనారోగ్యంతో ఆసుపత్రుల్లో ఉన్న నాలుగు నెలల కాలంలో తల్లి అప్పులు చేసి చికిత్స చేయించినా ఫలితం లేకపోయింది. కుటుంబం పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కమ్మరి రమేష్ చారి గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి సొంతంగా 50 కిలోల బియ్యం అందజేసి, వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కట్ట చంద్రం, కిష్టయ్య, గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొల్ల నరేష్, నవీన్, రాజు, విజయ్, నరేష్, నిఖిల్, కమల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో డివిజనల్ పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయాలనీ ప్రజావాణి పిర్యాదు

**జహీరాబాద్ నేటిధాత్రి:**

ప్రజా పాలన ప్రభుత్వం అని ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని పలుమార్లు ముఖ్యమంత్రి పదే పదే ప్రసంగాలు చేసి చేప్పు తున్నప్పటికి అవేవి పట్టనట్టు కొందరు అధికారులు వేవహరిస్తున్న తీరును విసుకుచ్చేంది. సోమవారం ప్రభుత్వం నిర్వహించే ప్రజావాణిలో జహీరాబాద్ లో డివిజనల్ పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయాలని జహీరాబాద్ నియోజకవర్గం ప్రజలు ప్రజావాణి లో పిర్యాదు చేయడం జరిగింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చోరువ తీసుకొని డివిజన్ పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేసి ప్రజలకు అదుబాటులో ఉంటూ ప్రజా సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో ముఖ్యమంత్రి పెషిలో మరియు పంచాయతీరాజ్



కమీషనర్ కార్యాలయం లో పిర్యాదు చేస్తామని పిర్యాదుదారులు తెల్పడం జరిగింది. ముఖ్యమంత్రి మాటలు అగౌరవపరచకుండా అధికారులు చూసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## అన్నదానం..మహాదానం



**వరంగల్ ,నేటిధాత్రి:**

గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని ఆటో నగర్ లోని శ్రీ లక్ష్మి గార్డెన్స్ ఎదురు గల బాల గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అన్నదాతలు ముద్దు రాజు–శారదా కుటుంబం సభ్యులు అన్నదానం నిర్వహించారు. అన్ని దానాలలోకెల్లా అన్నదానం మహాదానమని, భగవంతుడి సన్నిధిలో అన్న ప్రసాద స్వీకరణ ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తుందని అన్నదాతలు వెల్లడించారు. లంబోధరుడు, ఏకదంతుడు, తొలి పూజలు అందుకునే భగవంతుడు బొజ్జ గణపయ్యను.. అందరికీ సిద్ధి, బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నట్టు ఈ సందర్భంగా తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనలో



హాయిగా భగవంతుడిని తలుచుకోవడం, గణనాథుడి స్మరణలో సమయం గడపడం చక్కటి విషయమేనని భక్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాల గణపతి యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక పెద్దలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 2 వేల దీపాలతో గణపతికి అలంకరణ

**భూపాలపల్లి నేటిధాత్రి**

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని హైటెక్ కాలనీలో మహిళలు ఆరవ రోజు గణపతికి అంగరంగ వైభవంగా దీపాలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీలోని 200 మంది వరకు మహిళలు పాల్గొని గణపతికి 2000 దీపాలతో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలలో ఆది దేవుడైన గణపతి దేవునికి ప్రతిరోజు పూజలు చేస్తూ,నైవేద్యం సమర్పిస్తూ ఆనందోత్సవాలతో ఈ పండుగను జరుపుకుంటామని, ఈ పండుగ సనాతన ధర్మాన్ని పెంపొందించడానికి తోడ్పడుతుందని, మన ఆచార వ్యవహారాలను రాబోయే



తరాలకు నేర్పించడం కోసం ఉపయోగపడుతూ, మనలో ఏకత్వాన్ని భక్తి భావాన్ని ,ఆధ్యాత్మిక శక్తిని పెంచుతూ ఈ పండగ మన సంస్కృతి సంప్రదాయాల కాపాడుకోవడం కోసం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

## కరువు మండలంగా ప్రకటించాలి'



**జహీరాబాద్ నేటిధాత్రి:**

ఝరాసంగం మండలంలో వివిధ గ్రామాలలో గత కొన్ని రోజుల నుండి భారి నుంచి అతి భారీ వర్షాలు కురవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పెసర మినుము, పత్తి, సోయా, మొక్కజొన్న చాలావరకు నీట మునిగాయి. వర్షాల ప్రభావంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీర్ఘకాల సగటులో 109% వర్షపాతం నమోదయింది. ఆగస్టులోనే రికార్డు స్థాయిలో వానలు కురిశాయి. సాధారణం కంటే 75% వర్షపాతం నమోదయింది .కావున తెలంగాణ ప్రభుత్వం మండలంలోని ప్రతి గ్రామాన్ని ఏ.ఈ.ఓ, ద్వారా సర్వే



▶▶ టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నుల్క మానిక్ రావు

చేయించి అన్ని పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని, మాణిక్ రావు డిమాండ్ చేశారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్

**జహీరాబాద్ నేటిధాత్రి:**

జహీరాబాద్ పట్టణ పోలీసులు సోమవారం రాత్రి జహీరాబాద్ పట్టణంలోని పేకాట స్థావరంపై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 15800/– నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, మరియు 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు, జహీరాబాద్ పట్టణంలోని మస్తాన్ కాలనీలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు తెలిసింది. దీంతో జహీరాబాద్ టౌన్ సబ్–ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. వినయ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి దాడి చేశారు. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి,



వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట రిత్య చర్య తీసకుంటారని తెలిపారు.

## జాతీయ అవార్డుకు అందుకున్న రామకృష్ణగౌడ్

**భూపాలపల్లి, నేటిధాత్రి**

టేకుమట్లజి మండలంలోని బూర్నపల్లి గ్రామానికి చెందిన నేరేళ్ళ రామకృష్ణగౌడ్ రాష్ట్రీయ సేవ పురష్కర్ జాతీయ అవార్డు 2025 ను హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయంలో ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్, చైర్మన్ ఆకుల రమేష్ రామకృష్ణగౌడ్ తండ్రి నేరేళ్ల చేరాలు గౌడ్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు గత కొన్ని సంవత్సరాలుగా అన్ని కులాలను ఏకం చేయడంతో పాటు, ఆయన చేసిన వివిద సామాజిక కార్యక్రమాలను గుర్తించడంతో పాటు, నాడు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గ పాల్గొని రాష్ట్ర సాదనలో తనదైన ప్రతిభ కనపర్చడం, నేడు బీఆర్ఎస్ కార్మిక శాఖ తరుపు కార్మికులను ఏకతాటిపైకి తేవడంతో



పాటు వారిని చైతన్యం పరచడంతో పాటు, వారి హక్కుల కోసం పోరాడం చేయడాన్నీ గుర్తించి ఉత్తమ జాతీయ అవార్డును అందజేసినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. తెలిపారు. మారుమూల గ్రామమైన బూర్నపల్లి గ్రామం నుండి జాతీయ స్థాయి అవార్డును అందుకోవడం పట్ల మండల ప్రజలు రామకృష్ణగౌడ్ కి శుభకాంక్షలు తెలిపి అభినందిస్తున్నారు.

## ఘనంగా డిప్యూటీ తహాశీల్దార్ జన్మదిన వేడుకలు

**జహీరాబాద్ నేటిధాత్రి:**

మొగుడంపల్లి మండలం డిప్యూటీ తహాశీల్దార్ జుబేర్ జన్మదినాన్ని సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువా పూలమాలలతో సన్మానించి డిప్యూటీ తాసిల్దార్ జుబేర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సిద్ధారెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి క్వింటా బియ్యం అందజేత

▶▶ టి పి సి సి, ఓ బి సి వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్



**కేసముద్రం, నేటి ధాత్రి**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధి కేసముద్రం విలేజ్ చైతన్య నగర్ కాలనీలో ఇటీవల అకాల మరణం చెందిన వల్లందాస్ కొమురయ్య కు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి టిపిసిసి ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ ఒక క్వింటా బియ్యం బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూతగా అందివ్వగా కేసముద్రం కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కత్తెరసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్ బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాసాడి శ్రీనివాస్ మండల ఎస్టీసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర రమేష్ చైతన్య నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెండ్యాల లక్ష్మణ్ మాజీ వార్డ్ మెంబర్ మేకల లచ్చమ్మ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సుభాష్ రెడ్డి బోళ్ల కటయ్య ఉల్లి వెంకటేశ్వర్లు లావుడియా వెంకన్న అజ్మీర రాజు శ్రీరాముల సమ్మయ్య తదితరులు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది.

## నిజాంపేటలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి

**నిజాంపేట, నేటిధాత్రి**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో వై.యస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గొప్ప రాజకీయవేత్త వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొమ్మట బాబు, వై వెంకటేశం, మారుతి, రవి, అబ్దుల్ ,కృష్ణ తదితరులు ఉన్నారు.



## టీయూడబ్ల్యూజే ఐజేయూ మండల కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



**నిజాంపేట, నేటిధాత్రి**

మండల కేంద్రంలో మంగళవారం టియుడబ్ల్యూజే ఐజేయు మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా అజ్గర్, ఉపాధ్యక్షులు నవీన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జీడి చంద్రకాంత్ గౌడ్,కోశాధికారి బండారి సిద్ధ రాములు, ముఖ్య సహాయ కార్యదర్శిలుగా కుర్మ బాలరాజ్, ఊడెపు శ్రీకాంత్ ముఖ్య సలహాదారులుగా భైరవరెడ్డి ,భరత్ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో జర్నలిస్టు సమస్యలపరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం

**ఓదెల(పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి:**

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో గోపికృష్ణ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. గ్రామ గణపతి మండపంలో ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించగా అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. సంఘం అధ్యక్షుడు డబ్బేట మల్లేశం మాట్లాడుతూ, గణపతి నవరాత్రులు గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీక. ఇలాంటి సమయాల్లో అన్నప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తి, సేవ, సౌహార్దం పెంపొందుతుంది. గ్రామంలో సామాజిక స్ఫూర్తిని పెంచడం గోపికృష్ణ



పద్మశాలి సంఘం ప్రధాన ధ్యేయం అని పేర్కొన్నారు. మహా అన్నదానంలో గ్రామస్తులు, చిన్నలు పెద్దలు, పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి





- శోభాయాత్రలో డి.జే లకు అనుమతి లేదు
- సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.ఐపిఎస్

**సిరిసిల్ల టౌన్: (నేటిధాత్రి)**
సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఈరోజు గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీస్ వారి నిబంధనలు పాటించాలని,నిర్దేశించిన సమయానికి శాంతియుత వాతావరణంలో నిమార్జనం పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈరోజు పట్టణ పరిధిలోని పలు గణేష్ మండపాలను పరిశీలించి నిర్వహకులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.జిల్లాలో ప్రశాంతవంతమైన వాతవరణంలో గణపతి నవరాత్రులు కోనసాగుతున్నాయని.జిల్లా వ్యాప్తంగా సుమారుగా 2100 వినాయక మండపాలు కొలువుదీరినవని,అట్టి మండపాల నిర్వాహకులు పోలీసు శాఖ వారిచే సూచించబడిన సూచనలు తప్పక పాటించాలన్నారు.వినాయక మండపాలు వద్ద అప్రమత్తంగా ఉంటూ అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవలన్నారు.నిమజ్జనం రోజున.ఎట్టి పరిస్థితుల్లో డి.జే లకు అనుమతి లేదని నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు ఏర్పాటు చేసిన డి.జే యజమానులతో పాటుగా మండపాల నిర్వహకులపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.మండపాల నిర్వహకులు నిర్దేశించిన సమయనికి నిర్జనం పూర్తి అయ్యేలా ప్రణాళిక చేసుకోవాలని, పోలీస్ వారి సలహాలు సూచనలు తప్పక పాటిస్తూ ఏలాంటి గొడవలు అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు.ఎలాంటి సమస్యలు తలెత్తిన, అవాంచనీయ సంఘటనలు జరిగిన వెంటనే పోలీస్ వారికి సమాచారం అందింవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో,డి.ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ సిబ్బంది ఉన్నారు.

# ఏ ఆపద వచ్చిన మీకు అండగా ఉంటా




- పీరియ నాయక్ కుటుంబానికి ఆర్థిక చేయూత
- నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాదావత్ పవన్ కళ్యాణ్

**కేసముద్రం, నేటిధాత్రి**
సబ్ స్టేషన్ తండ వాస్తవ్యులు బానోత్ పీరియా నాయక్ గ్రామ పంపు ఆపరేటర్ గా గత కొన్ని సంవత్సరాలు పని చేశారు కావున మాజీ సర్పంచ్ కి"శే"గుగులోతు వెంకన్న కుటుంబ సమక్షంలో మంగళవారం పెద్దకర్మ సందర్భముగా మానుకోట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాదావత్ పవన్ కళ్యాణ్ నాయక్ పీరియ నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మానవత్వంతో ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి నగదుగా 6000 /- రూపాయలు అందజేయడం జరిగింది బానోత్ పిరియా నాయక్ భార్య బానోత్ బిచ్చాలి మరియు తన కుమారుడు బానోతు సురేందర్ కూతురు సంగీత కు ఎల్లప్పుడు మీ కుటుంబానికి అండగా ఉంటానని ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూర్చే పథకాలు ఏమైనా ఉంటే నా వంతు సహాయంగా తప్పకుండా మీ కుటుంబానికి అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గుగులోత్ శివుడు గూగులోత్ సుక్యనాయక్ గుగులోతు నరేష్ (బోయ) గుగులోతు విజయ్ నాయక్ గ్రామ పెద్దలు మరియు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జహీరాబాద్‌లో సిపిఐ జాతీయ నాయకుల ఘన సన్మానం

**జహీరాబాద్ నేటిధాత్రి:**
జహీరాబాద్ పట్టణానికి విచ్చేసిన ఏఐటీయూసీ జాతీయ కార్యదర్శి అమర్జిత్ కౌర్, సిపిఐ జాతీయ కార్యదర్శి అజిజ్ పాషా గారిని సిపిఐ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జిల్లాలుద్దీన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జాతీయ కార్యదర్శి అమర్జిత్ కౌర్ మాట్లాడుతూ, "దేశంలోని కార్మికులకు సంబంధించిన నాలుగు ముఖ్యమైన చట్టాలను రద్దు చేయడం పూర్తిగా దారుణం" అని అభిప్రాయపడ్డారు. కార్మిక హక్కులను హరించే విధానాలను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. సిపిఐ జాతీయ కార్యదర్శి అజిజ్ పాషా మాట్లాడుతూ,



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు కార్మిక, రైతు, చిన్న మధ్య తరగతి ప్రజలకు చేటు చేస్తాయని విమర్శించారు. "ప్రజా సమస్యలపై పోరాడటమే సిపిఐ లక్ష్యం" అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక సిపిఐ నాయకులు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొని జాతీయ నాయకుల అభిప్రాయాలను స్వాగతించారు.


# రామరాజ్యం తలపించేలా వైఎస్ఆర్ పాలన



- టిపిసిసి జనరల్ సెక్రెటరీ నల్లపు దుర్గాప్రసాద్
- చర్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ఆర్ 16వ వర్ధంతి వేడుకలు

**నేటిధాత్రి, చర్ల** డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా చర్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి భద్రాచలం టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నల్లపు దుర్గా ప్రసాద్ ఘనంగా నివాళులు అర్పించారు వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రధాన ఎజెండాగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి భారత దేశంలోనే గుర్తింపు పొందుతూ రామరాజ్యం తలపించేలా దివంగత సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలన ప్రజలకు అందించారని అన్నారు ప్రజలకు చేరువుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పాదయాత్రలు చేసి ప్రజల కష్టాలు తెలుసుకున్న మహోన్నత వ్యక్తి అన్నారు కాంగ్రెస్ పార్టీ చర్ల మండల యువ నాయకులు విజయ్ నాయుడు మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ పథకం విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకాలను ప్రవేశపెట్టిన చిరస్మరణీయుడు అని కొనియాడారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండెపుడి భాస్కరరావు మాట్లాడుతూ రైతులకు సాగునీటి కాలువలను పంట పొలాలకు అందించి సాగునీటిని అందించిన మహోన్నత వ్యక్తి అన్నారు మాజీ ఎంపీటీసీ చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు మడకం పద్మ మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన మహోన్నత నాయకుడు వైఎస్సార్ అని అన్నారు చర్ల ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ సాల్మన్ రాజు మాట్లాడుతూ ఆనాడు ఇందిరమ్మ ఇళ్ళను ఇచ్చి పేద ప్రజలకు గూడును కల్పించిన మహనీయ దేవుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో చర్ల కాంగ్రెస్ నాయకులు గుండెపుడి భాస్కరరావు ఎస్సి సెల్ మండల ప్రెసిడెంట్ సల్మాన్ రాజ్ సీనియర్ కాంగ్రెస్ యువ నాయకులు విజయ్ నాయుడు సత్తిబాబు మాజీ ఎంపీటీసీ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు మడకం పద్మ అంజి బబు మేడి రమేష్ మైపా జోగారావు చింతయ్య మండల మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# నిమజ్జన సమయాల్లో జాగ్రత్తలు పాటించాలి



**నిజాంపేట: నేటి ధాత్రి**
వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిజాంపేట స్థానిక ఎస్సై రాజేష్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో చెరువులు, కుంటలు అధికంగా నిండాయని నిమజ్జన సమయంలో మండప నిర్వహకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కరెంటు వైర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. చిన్నపిల్లలను చెరువులు కుంటల వద్దకు తీసుకువెళ్లొద్దన్నారు. శాంతియుత వాతావరణం లో పండగలు నిర్వహించుకోవాలని సూచించారు. అత్యవసర సమయంలో 100 కు డయల్ చేయాలన్నారు

# నోటీస్ బోర్డులో ఓటర్ల తుది జాబితా

**మహాదేవపూర్ (నేటి దాత్రి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామపంచాయతీ లో ఓటర్ల తుది జాబితాను మంగళవారం రోజున ప్రజల సందర్శనార్థం నోటీసు బోర్డులో ఉంచారు. గ్రామపంచాయతీ లో ఓటర్ల తుది జాబితాను గ్రామపంచాయతీ సిబ్బందితో సేకరించి మండల పంచాయతీ అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సందర్శనార్థం నోటీస్ బోర్డ్ లో ఉంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కల్పన,



గ్రామ ప్రజలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారు పథకాలతో మెరిసిన మొగుళ్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు

- ప్రధానోపాధ్యాయులు విజయ పాల్ రెడ్డి





**మొగుళ్ళపల్లి నేటి ధాత్రి**
పోలీసు శిక్షణ కళాశాల మామునూరు ఆవరణలో 4 వ తెలంగాణహా ఎయిర్ ఫోర్స్‌హాహా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన" కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంపు"–7 లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొగులపల్లి నుండి 12 మందిహా ఎన్.సి.సి క్యాడేట్స్‌హా పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా నిర్వహించిన ఆటల పోటీలలోహా వాలీబాల్,హా టాగ్ ఆఫ్ వార్, ఆటలలోహా గోల్డ్‌హా మెడల్ సాధించగా,హా మెరుగు సంజయ్ 100 మీటర్ల పరుగు లో మొదటి స్థానము పొంది గోల్డ్ మెడల్ సాధించారనిహా పాఠశాల ప్రధానోపాధ్యాయులు , విజయ పాల్ రెడ్డి ఎన్సిసి అధికారిహా జి. రాజయ్య లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి విజయాలు ఇంకా ఎన్నో సాధించాలని, మంచి ప్రవర్తన, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని, పాఠశాలకుహా మీ ఊరికిహా రాష్ట్రానికి , దేశానికిహా మంచి పేరు తీసుకురావాలనిహా సూచించారు. అదేవిధంగా దేశానికి ముగ్గురే ముగ్గురుహా ఎలాంటి స్వార్థం లేకుండా సేవ చేసేవారు, సైనికుడు, రైతు, క్రీడాకారుడు కావునహా మంచి చదువుతోపాటుహా ఆటలలో రాణించి మంచి దేశభక్తిని కలిగి ఉండాలని సూచించారు . ఈ కార్యక్రమంలో గోల్డ్ మెడల్ సాధించిన ఎన్. సి.సి విద్యార్థులనుహా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుహా శ్రీమతి భాగ్యశ్రీ,హాహా ,హా శ్రీమతి ఏ.వీ. ఎల్ . కళ్యాణి,హా జి .అనిల్ కుమార్, బి. కుమారస్వామి కే .ప్రవీణ్, ఎం. రాజు,హా శ్రీమతి పి. లలిత, జి. విజయ భాస్కర్, శ్రీమతిహా వై. శ్రీకళహా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వంత ఖర్చుతో మట్టి వేయించిన మాజీ కౌన్సిలర్

**వనపర్తి నేటిదాత్రి**
వనపర్తి పట్టణంలోని 15 వ వార్డులో మారెమ్మ కుంట దగ్గర రోడ్డు పై ప్రజలు వాహనాలు వెళ్ల డానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంగా స్వ%శీ%త ఖర్చుతో 15 వ వార్డ్ మాజీకౌన్సిలర్ మట్టి వేయి %శీ%చారు ఈ సమస్య పై వార్డు ప్రజలు బండారు కృష్ణ దృష్టికి తీసుకువెళ్లారు . 15 వ వార్డు ప్రజలు పి శ్రీనివాసులు ముంత మన్యం మున్నూర్ సురేందర్ బండారు భరత్ కుమార్ సంతోష్ తదితరులు రోడ్డు పై మట్టి వేయి %శీ%చి నందుకు బండారు కృష్ణ నకు మున్సిపల్ కమిషనర్ కు ఒక ప్రకటన లో కృతజ్ఞతలు తెలిపారు



# తెలంగాణకు వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టు



- ఘోష్ కమిషన్ నివేదిక కాంగ్రెస్ పార్టీ స్క్రిప్టు.
- కాంగ్రెస్ పార్టీ తాటాక చప్పులకు భయపడేది లేదు.
- మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి.

**నల్లబెల్లి, నేటి ధాత్రి:** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికకు వ్యతిరేకంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మండలలోని నల్లబెల్లి క్రాస్ జాతీయ రహదారి365 పై మండల పార్టీ అధ్యక్షుడు భానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసి నది జలాలను ఆంధ్రకు తరలించే కుట్రలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారని. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కలసి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ నది జలాలను ఆంధ్రాకు తన రాజకీయ గురువుకు గురుదక్షిణగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించే తీరు ప్రజలందరికీ అర్థమవుతుందని ఎద్దేవ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి చేతకాకనే సిబిఐకి కాళేశ్వరం ప్రాజెక్టును అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసి వేయడమేనని అర్థమవుతుంది. నిన్నటి వరకు సిబిఐ పై అనేక ఆరోపణలు చేస్తూ వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కసారిగా మాట ఎందుకు మార్చాడో ప్రజలకు వివరించాలన్నారు. దీని వెనకాల ఉన్న శక్తులు వారి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు క్షుణ్ణంగా తెలియజేసే బాధ్యత రేవంత్ రెడ్డి కి లేదా ఇది కచ్చితంగా కాంగ్రెస్ బిజెపి ఆడుతున్న నాటకం ఎవరెన్ని బెదిరింపులకు పాల్పడిన బి ఆర్ఎస్ పార్టీ భయపడేది లేదని రాష్ట్ర సాధనలో అనేకసార్లు ప్రజా ఉద్యమంలో పాల్గొని ఎన్నో కేసులను భరించి జైల్లో మగ్గి రాష్ట్రాన్ని సాధించే దిశగా ఉద్యమించిన ఏకైక పార్టీ బి ఆర్ఎస్ పార్టీ . రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని త్యాగాలకైనా సిద్ధంగా ఉండి ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఉడుగుల ప్రవీణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, నాయకులు గందే శ్రీనివాస్ గుప్తా, నాన బోయిన రాజారాం యాదవ్, మామిండ్ల చిన్న మోహన్ రెడ్డి, పాండవుల రాంబాబు, ఖ్యాతంశ్రీనివాస్, ఊరటి అమరేందర్ రెడ్డి, గుమ్మడి వేణు, మేడిపల్లి రాజు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలకు ఆర్థిక సహాయం అందజేత



**కరకగూడెం,, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,,నేటిధాత్రి.**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం ఆదివాసి జేఏసి ఆధ్వర్యంలో వెంకటాపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం పోలేబోయిన సుశీల దశదిన కర్మలకుగాను ఆదివాసి జేఏసీ, మరియు దాతల సహాయార్థం 125%ఎస్త్ర% ల బియ్యం, 15%ఎస్త్ర% నూనె ఇవ్వటం జరిగింది. అలాగే తన వంతు సహాయంగా మన మండల రెవిన్యూ భూభారతి ఆపరేటర్ చందా కౌసల్య 6,500 రూపాయలు నిరుపేద కుటుంబానికి తన వంతు సహాయంగా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో జేఏసీ అధ్యక్షులు పోలేబోయిన వెంకట నారాయణ గారు, మాజీ సర్పంచులు పాయం నర్సింహారావు గారు, పోలేబోయిన పాపక్క ,ఆదివాసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి కలం సాంబమూర్తి, పోలేబోయినా సర్వేశ్వరావు, తుడుందెబ్బ మండల అధ్యక్షులు పోలేబోయినా ప్రేమ్ కుమార్, కలం సంపత్, ఉకే నరేష్, పోలేబోయిన స్వామి ప్రసాద్, రాజశేఖర్, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

**గంగాధర, నేటిధాత్రి:**

గంగాధర మండలంలోని కురిక్యాల పీఏసీఎస్ (సహకార సంఘం) ఎదుట రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగు సీజన్ మధ్యలో యూరియా ఎరువుల కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. పంటలు ఎండిపోతున్నాయంటూ రైతులు కరీంనగర్%-%జగిత్యాల ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. "కావాలి కావాలి యూరియా కావాలి", "సీఎం డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు. ఉదయం నుంచి పీఏసీఎస్ ముందు క్యూలలో నిలబడి కూడా ఎరువులు దొరకకపోవడంతో విసిగిపోయిన రైతులు చివరికి రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపారు. వందలాది వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. "మీ సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేస్తాం" అని భరోసా ఇచ్చి



ఆందోళన విరమింపజేశారు. అయితే రైతులు మాత్రం "ప్రభుత్వం తక్షణమే స్పందించి యూరియా ఎరువుల కొరతను తీర్చకపోతే ఉద్యమాన్ని ముమ్మరం చేస్తాం" అని హెచ్చరించారు. రైతులు మాట్లాడుతూ %-% "ఒక యూరియా కోసం రోజంతా క్యూలలో నిలబడి చివరికి ఖాళీ చేతుల్తో ఇంటికి వెళ్ళాల్సి వస్తోంది. మాకు ఎరువులు అందకపోతే పంటలు ఎండిపోతాయి. ప్రభుత్వం రైతుల కష్టాలను గుర్తించి వెంటనే యూరియా సరఫరా చేయాలి" అని డిమాండ్ చేశారు. గ్రామాల నుంచి కూడా రైతులు పెద్ద ఎత్తున వచ్చి ఆందోళనలో పాల్గొన్నారు. ఎరువుల కొరత కారణంగా పంటల దిగుబడి ప్రభావితమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# గ్రామాల్లో పీఎం విశ్వకర్మ యోజన పథకం



**గణపురం, నేటిధాత్రి**

గణపురం మండలం దరినగర్ గ్రామం వాసులకు పీఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా పోతారపు లక్ష్మి, పబ్బెటి సంధ్య లకు పూలు అల్లుకునే 15 వేల రూపాయల విలువ చేసే కిట్టును ఉచితంగా పోస్ట్ ఆఫీస్ ద్వారా అందజేశారు ఈ పథకం ద్వారా వారం రోజులు శిక్షణ పొందిన వారం రోజులకు 4000 నగదు ను ఆర్థిక అభివృద్ధి కి తోడ్పాటు పొందడానికి బ్యాంకు ద్వారా 5 పైసల వడ్డీకి ఒక లక్ష రూపాయల లోన్ ను అందించారు అని తెలుపుతు లబ్ధి పొందిన మహిళలు వారి ఆర్థిక తోడుబాటుకు సహకరించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరేలా సహకరించిన రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో

**జహీరాబాద్ నేటిధాత్రి:**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు నాయకత్వంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా ఈరోజు జహీరాబాద్ పట్టణంలోని బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా మరియు రస్తా రోకో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది కెసిఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఇది జరుగుతున్నది. సిబిఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును నిర్వీర్యం చేయడమే.నిన్నటిదాకా సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చారు.తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐ కి అప్పజెప్పడం వెంటనే ఉపసంహరించుకోవాలి. లేదంటేము న్ముందు ధర్నా కార్యక్రమాలు ఇంకా ఉధృతం



చేస్తామని.బిఆర్ఎస్ పార్టీ కేసులు మా పార్టీకి కొత్త కాదని అన్నారు.ఒక వైపు రైతులు పంటలకు యూరియా లేక అల్లాడిపోతుంటే వారి గురించి పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు , న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షులు మొహియొద్దీన్ ,మాజీ ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్,మాజీ కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నరసింహా గౌడ్ , వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ వార్డ్ సభ్యులు ముఖ్య నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# గోల్డ్ మెడల్ సాధించిన వారిని అభినందించిన మాంటిసోరి హై స్కూల్ యాజమాన్యం

**మందమర్రి నేటిధాత్రి**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో ఆదివారం రోజు కమ్యూనిటీ హాల్లో జరిగినటువంటి రాష్ట్రస్థాయి మాస్టర్ ఆర్ట్స్ కుంఫు అండ్ కరాటే పోటీలలో మాంటిసోరి హైస్కూల్లో 3వ క్లాస్ విద్యాభ్యాసం పొందుతున్న పెంద్యాల శ్రీకృతి, 4వ క్లాస్ అద్విక్, విద్యతోపాటు ఉత్తమ క్రీడాకారులుగా మొదటి స్థానంలో గెలుపొందడం జరిగింది. గోల్డ్ మెడల్ సాధించినటువంటి వారిని స్కూలు యాజమాన్యం పోలు శ్రీనివాస్, ముఖ్యఅతిథిగా సోతుకు సుదర్శన్, మాస్టర్ కృష్ణ, విద్యార్థుల సమక్షంలో ఇరువురిని అభినందించారు. సుదర్శన్ మాట్లాడుతూ. విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో



ముందుకు సాగి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చి తాము విద్యను నేర్చుకునే పాఠశాల పేరును నిలబెడుతూ. ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత, టీచర్లు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా రోడ్డుపై ధర్నా

- కాంగ్రెస్ కుట్రలకు భయపడేది లేదు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం..




**జహీరాబాద్ నేటిధాత్రి:**

కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా ఈ రోజు మొగుడంపల్లి మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ నాయకులు శికారి గోపాల్,బి.రాములు ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన ధర్నా చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్ర రాజకీయాలను తీవ్రంగా ఖండించారు తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్టు కాళేశ్వరం అని ఇది దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్టు అని లక్షల ఎకరాలకు నిరంధిస్తూ రైతులకు ప్రాణాదారంగా నిలుస్తోందని అన్నారు,ఘోష్ కమిషన్ నాటకం సిబిఐ దర్యాప్తు బూటకం కేసీఆర్ ను బద్నాం చేసేందుకే కాళేశ్వరంపై బురద చల్లడం అన్నారు కాంగ్రెస్ కుట్రలకు ఎవ్వరు భయపడేది లేదని ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలుచేయడం చేతకాని ముఖ్యమంత్రి అని బిఆర్ఎస్ పార్టీని ఎవ్వరు ఏమి చేయలేరని ప్రజలు బీఆర్ఎస్ పార్టీనే కావాలని కోరుకొంటున్నారని అన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టి.రాములు, జేట్టప్ప,చల్లా శ్రీనివాస్ రెడ్డి,సి.యం. విష్ణువర్ధన్ రెడ్డి,జ్ఞానేందర్,చందర్ స్వామి,సుభాష్ చందర్, చవాన్ శివరాం,చందర్ రాథోడ్ పూజారి,కీరు,గొల్ల నాగన్న,గొల్ల విజయ్,విఠల్, నాగయ్య,జి.రాజు,తదితరులు పాల్గొన్నారు,

# బొజ్జ గణపయ్యకు108 ప్రసాదాలతో పూజలు

**మందమర్రి, నేటిధాత్రి**

గత 5 సంవత్సరాలుగా శ్రీ బాల గణేష్ మండలి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అందరూ చిన్న పెద్ద అందరూ కలిసి భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రుల ఉత్సవాలను జరుపుతున్నారు. మందమర్రి శ్రీ బాల గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయకుడికి అత్యంత ఇష్టమైన మోదకం, లడ్డు ప్రసాదాలు, ఉండ్రాళ్ళు, పూరి, కోవా, పానకము,అరిసి పొంగల్,కుజి,బూందీ, చారు, నైవేద్యము పండ్లు పలహారాలు 108 ప్రసాదాలతో బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు అందరూ కలిసి మన సాంస్కృతికి అనుగుణంగా చీరలు కట్టుకొని గణనాథుని పూజలో పాల్గొన్నారు. తదనంతరం మహా గణనాథునికి హారతి పాటలతో హారతిపట్టి



పూలతో అభిషేకం చేసి ఆ మూషిక వాహనానికి భక్తితో అలరించిన భక్తులు ఈ కార్యక్రమం లో ముఖ్యులుగా ముందు ఉండి నడిపించిన వారు... చిటికనేని వెంకట్రావ్ సుశీల, పంబాల శ్రీనివాస్, పట్టి భాను చందర్, పట్టి సతీష్ బాబు, మారం వినీత్, కుంభం రాజు, నూనె రాజేశం, కట్ట తాత రావు, కట్ట సూరిబాబు, అనబోయిన కుమార్, కొమ్మ రాజబాబు, ముప్పు రాజు భక్తులు పాల్గొన్నారు.

# గణపతికి పూజలు చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి నేటిధాత్రి**

మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి మట్టి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, అందరికీ వినాయకుని ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం మాట్లాడిన ఆయన పర్యావరణహిత గణేశులనే ప్రతిష్ఠించుకోవాలని, జిల్లా ప్రజల శుభకార్యాలు సదా సఫలమయ్యేలా గణనాయకుడి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. గణేశుని దీవెనలతో అన్ని విఘ్నాలు తొలగి ప్రజలు సుఖ శాంతులు, సౌభాగ్యాలతో విరాజిల్లాలని, అభివృద్ధి



లో జిల్లా రోల్ మోడల్ గా నిలవాలని ప్రత్యేకంగా పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, సిపిఓ బాబూరావు, డి డబ్ల్యు ఓ మల్లేశ్వరి సి సెక్షన్ ఎఓ ఎన్ శ్రీనివాస్, ఈడీఎం శ్రీకాంత్, ఐడిఓసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- రైతుల గోస పట్టించుకోని ప్రభుత్వం
- మారపల్లి మల్లేష్ సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి

**భూపాలపల్లి నేటిధాత్రి**

టేకుమట్ల.. మండల కేంద్రంలో రైతులు యూరియాకోసం గంటల తరబడి లైన్లో నిలబడిన పూర్తిస్థాయిలో రైతులకు సరిపడా యూరియా దొరకలేదు అని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక లారీ లోడ్ రావడానికి వారం పట్టింది వచ్చిన లారీ యూరియా రైతులకు ఏమాత్రం సరిపోలేదు ఒకటి రెండు బస్తాలతో సరిపెట్టుకున్న దొరకని రైతులు నిరాశతో వెనుతిరిగి పోతున్నారు మళ్లీ లారీ వస్తదని చిట్టీలు ఇచ్చిన ఈ లారీ రావడానికి వారం పడతదో పది రోజులు పడుతదో అని రైతుల నిరాశ చెందుతున్నారు రైతులకు సరిపడా యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పూర్తి స్థాయిలో యూరియా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం వర్షాకాల సీజన్లో రైతుల పంటలు ఎర్రబడి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అయినప్పటికీ సరిపడా యూరియా అందించడంలో జిల్లా ఉన్నతాధికారులు సమన్వయంతో పనిచేసి తక్షణమే ఈ ప్రాంత రైతులకు సకాలంలో లారీ వచ్చే విధంగా చర్యలు తీసుకొని మిగిలిన రైతులకు రేపే యూరియా పంపిణీ చేయాలని అన్నారు చిట్టీలు తీసుకున్న రైతులందరికీ యూరియాస రఫరా చేయాలని రైతులను ఈ విధంగా ఇబ్బంది చేస్తే రానున్న రోజుల్లో ఉద్యమాలు తప్పవని హెచ్చరిస్తావున్నాం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామచంద్ర మాదిగ ఆకునూరి జగన్ పాల్గొన్నారు



# బాధిత కుటుంబాన్నీ పరామర్శించిన మాజీ దేవస్థాన చైర్మెన్

**మహాదేవపూర్ (నేటిదాత్రి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోనీ రామ్ టెంకి మల్లక్క మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మంగళవారం రోజున మాజీ దేవస్థాన చైర్మన్ గుడాల శ్రీనివాస్ పరామర్శించారు. మహాదేవపూర్ గ్రామపంచాయతీ పరిధిలో అనారోగ్యంతో రామ్ టెంకి మల్లక్క మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మాజీ దేవస్థాన చైర్మన్ గుడాల శ్రీనివాస్ పరామర్శించి ఆమెకు శాంతి చేకూరాలని దేవున్నీ ప్రార్థించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బాధితకుటు



ంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వఆసుపత్రికి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



**వనపర్తి నేటిదాత్రి**

వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యంతో సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు దివ్యాంగులకు సదరం క్యాంపు ఏర్పాటుకు అవసరమైన గదులను పరిశీలించారుడెంగ్యూ జ్వరాలను ఆదిలోనే గుర్తించి సరైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. జ్వరం లక్షణాలతో వచ్చే వారందరికీ రక్త పరీక్షలు నిర్వహించి డెంగ్యూ లేదా వైరల్ జ్వరాల ఎలాంటి జ్వరం ఉందో గుర్తించి అవసరమైన వైద్యం అందించాలని సూచించారు. ఈ నెలలో ఇప్పటి వరకు నిర్వహించిన రక్త పరీక్షల రిజిస్టరును కలెక్టర్ పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా శ్రీనివాసులు, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. రంగా రావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ఇతర ప్రొఫెసర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# బిక్షపతిని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**గణపురం నేటిధాత్రి**

గణపురం మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన గాజుల బిక్షపతి మాదిగ ఎం ఎస్ పి భూపాలపల్లి నియోజకవర్గం ఇన్చార్జి కి సర్జరీ జరగగా వారి గృహంలో వారిని కలిసి తన ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకత్వం మడిపల్లి శ్యాంబాబు మాదిగ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు దోర్నాల రాజేందర్ మాదిగ ఎమ్మార్పీ



ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర భద్రయ్య మాదిగ ఎంఎస్పి భూపాలపల్లి మండల అధ్యక్షులు తదితరులు కలిసినారు

# కాళేశ్వరం'పై అసత్య ఆరోపణలు మానుకోండి

- మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ

**మంగపేట నేటిధాత్రి** కాళేశ్వరం కూలిపోయిందని, రూ.లక్ష కోట్లు గంగలో పోశారని, ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని బీఆర్ఎస్ మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ హితవుపలికారు. కాళేశ్వరం'పై అసత్య ఆరోపణలు మానుకోండి పిగోస్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్లో ఏమిలేదని తెలిసి రాజకీయ కక్ష సాధింపు కోసమే సిబిఐ కీ అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదు, నిన్న మొన్నటిదాకా కూడా ఇదే కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులందరు కూడా సి బి ఐ నీ , ఈ డి ని కేంద్ర ప్రభుత్వ భారతీయ జనతా పార్టీ జేబు సంస్థలుగా మాట్లాడిన సందర్భంన్ని గుర్తు చేసుకోవాలి, ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టడానికి బీజేపీ వాడుకుంటుందని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, ఈరోజు కాళేశ్వరన్ని సి బి ఐ కీ అప్పగించాడన్ని ఏవిదంగా సమర్ధిస్తారు,అంటే కావాలనే కాంగ్రెస్ మరియు బీజేపీ ఒక్కటై కెసిఆర్ పైన కుట్ర చేస్తున్నారు, ఈ విషయలన్ని ప్రజలు గమనిస్తున్నారు, ప్రాజెక్టు కూలిపోతే.. నీరెలా ఎత్తిపోస్తున్నరు పంతాలు కాదు..ప్రజల పక్షాన నిలువాలి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ప్రాజెక్టు సంబంధించిన వాస్తవాలను ప్రజల తెలుసుకోవాలని అన్నారు కాళేశ్వరం కూలిపోయిందని, రూ.లక్ష కోట్లు వృథా అయ్యాయయని, ఒక్క చుక్క నీరు రైతులకు ఇవ్వలేదంటూ.. కాంగ్రెస్ చేస్తున్న అసత్య ప్రచారాన్ని మానుకోవాలని అన్నరు, కాళేశ్వరం కూలిపోయి ఉంటే.. ప్రస్తుతం ఎల్లంపల్లి నుంచి నంది రిజర్వాయర్కు, అక్కడి నుంచి గాయత్రీ పంపుహౌస్ ద్వారా మధ్యమానేరు ప్రాజెక్టుకు, అక్కడి నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్కు మూడు పంపులతో 9 వేల క్యూసెక్కులు ఎలా ఎత్తిపోస్తున్నదని ప్రశ్నించింది. నిజంగా కాంగ్రెస్ పాలకులు చెప్పినట్లుగా కాళేశ్వరం ప్రాజెక్టు నిరర్థకం అయి ఉంటే.. నీటిని ఎలా ఎత్తిపోస్తున్నదో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేసింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లంపల్లి నుంచి కొండపోమ్మ సాగర్వరకు ఎత్తిపోస్తున్న నీరు..కేసీఆర్ ఏర్పాటు చేసిన మోటర్లు, పంపుహౌస్ల ద్వారా కాదా?, ఈ రిజర్వాయర్లను కట్టింది తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కాదా? అంటూ నిలదీసిందరు ఎత్తిపోస్తున్న నీటిని రైతులకు ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులు , నీటి పారుదల శాఖ మంత్రి తాగేస్తారా?, కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వలేదంటూ అసత్య ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు.. ఇప్పుడు ఎత్తిపోస్తున్న నీటిని రిజర్వాయర్లోనే స్టాక్పెడుతారా? వాటిని రైతులకు ఇచ్చి సద్వినియోగం చేయరా? అంటూ మండిపడ్డారు కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ ఒక్కటే కాదని, 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్స్టేషన్లు, 21 పంపుహౌస్లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 98 కిలోమీటర్ల ప్రెజర్మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజీ సామర్థ్యం, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్ చేయడం, మొత్తంగా ఏటా 240 టీఎంసీల నీటి వినియోగం అంటూ.. కేసీఆర్తోపాటు బీఆర్ఎస్ పార్టీ పదే పదే చెబుతున్నా ప్రజలు అర్థం చేసుకున్నారే గానీ.. కాంగ్రెస్ ప్రభుత్వానికి, పాలకులకు అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు . తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నదులకు నడక నేర్పడమే కాదు.. గొలుసుకట్టు రిజర్వాయర్లను నిర్మించారు. సమైక్య రాష్ట్రంలో నిర్వీర్యమైన వ్యవసాయరంగానికి స్వరాష్ట్రంలో కేసీఆర్ మళ్లీ ఊపిరి పోశారు. ఇందుకోసం దేశం యావత్తు గర్వపడేలా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి వ్యవసాయరంగాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా తీర్చిదిద్దారు. దానిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టుపై పచ్చి అబద్ధాలు ప్రచారం



చేస్తున్నది . ఎల్లంపల్లి భూసేకరణకు రూ.300 కోట్లపైగా ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా?, ఎల్లంపల్లిని యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి అక్కడి నుంచి కాళేశ్వరం ఎత్తిపోతల్లో భాగంగా ఏర్పాటు చేసిన పంపులు, రిజర్వాయర్ల ద్వారా నీటిని ఎత్తిపోసి హైదరాబాద్ వరకు నీటిని తీసుకొచ్చింది వాస్తవం కాదా? సమాధానం చెప్పాలి. ఇక ముందైనా అసత్య ఆరోపణలు, తప్పుడు ప్రచారం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలి. %-% మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ అన్నారు

# చిరుమల్ల ఆశ్రమ పాఠశాలలో క్రీడా పోటీలు



**కరకగూడెం,, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలోని ఆశ్రమ బాలుర ఉన్నంత పాఠశాలలో చిరు మల్లలో మండల స్థాయి క్రీడ పోటీలను ఘనంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి దేవవర కుమార్ మరియు మండల విద్యాశాఖ అధికారి మంజుల పాల్గొని క్రీడాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఎంఈఓ లు మాట్లాడుతూ క్రీడాలు విద్యార్థుల శారీరక మానసిక వికాసాన్ని దోహదం చేస్తాయని మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపబడతారని పేర్కొన్నారు ఈ క్రీడాల్లో అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, కోకో, అథ్లెటిక్స్ వంట విభాగాల్లో విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ బాలరాజు, ప్రమీల, వివిధ పాఠశాలల క్రీడాల ఇంచార్జ్ ఉపాధ్యాయులు సిహెచ్ వసంతరావు, గోవింద్, బాలరాజు, రంజిత్ కుమార్, నాగేశ్వరరావు, మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదు

- బీసీలతో మోసాపూర్త రాజకీయం ఆడుతున్నది,
- కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ముదిరాజులను ఏగ్రూపులో చేర్చాలి,
- రాష్ట్రంలో 80 లక్షల ముదిరాజులకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్,
- ముదిరాజులకు ప్రత్యేకంగా ఏడు శాతం రిజర్వేషన్ ఇవ్వాలి,
- అన్యాయం చేస్తే కాంగ్రెస్ మట్టిలో కలుస్తుంది,
- రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు రాగి రాములు.



**రామాయంపేట, నేటిధాత్రి (మెదక్)**

రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల తీర్మానంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బీసీలతో మోసపూరిత రాజకీయాలు ఆడుతున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ నాయకులు రాగి రాములు మండిపడ్డారు. బీసీ జనాభా రాష్ట్రంలో 56 శాతం ఉన్నప్పటికీ వారికి న్యాయం చేయాలనే ఆలోచన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తీవ్రంగా విమర్శించారు. అసెంబ్లీలో తీర్మానం, ఆర్డినెన్స్ తర్వాత జీవో అనే పేరుతో రోజుకో నాటకం ఆడుతూ బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజమైన బీసీల సమస్యల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని మండిపడిన బీజేపీ నేతలు, "కామారెడ్డి డిక్లరేషన్ లో ముదిరాజులను బీసీడి నుండి బీసీఏకు మార్చుతామని మీరు మాటిచ్చారు. కానీ ఆ వాగ్దానాన్ని విస్మరించడం ముదిరాజులతో ఘోర మోసం చేయడమే" అని ఆరోపించారు. రాష్ట్రంలో 60%-%70 లక్షల మంది ముదిరాజులు ఉన్నారని గుర్తుచేసిన బీజేపీ నాయకులు, కేవలం ముదిరాజులకు ప్రత్యేకంగా 7 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. "ముదిరాజుల డిమాండ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోతే, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మట్టిలో కలిసిపోతుంది. ముదిరాజ్ సమాజం బీసీలతో ఏకం అయ్యి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్తుంది" అని హెచ్చరించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ వెంటనే అమలు చేసి, ముదిరాజులను బీసీడి నుండి బీసీఏకు మార్చాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్రస్థాయి నిరసన బాట పట్టింది.

# మెస్ కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేయాలి




- ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ.

**భూపాలపల్లి నేటిధాత్రి**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజులు విడుదల చేయాలని పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని విద్యాశాఖ కు మంత్రిని కేటాయించాలని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద రాష్ట్ర వందల మంది విద్యార్థులతో బారి ప్రదర్శన ర్యాలీ చేయడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం మాదిరిగా నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల ఫీజులపై తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అని వారు అన్నారు ఇప్పటికీ కనీసం చర్చ కూడా చేయడం లేదని అన్నారు. పెండింగ్ ఫీజు రీయంబర్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయకపోవడంతో ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదని వారికి ఉద్యోగాలు ఇతర కోర్సుల్లో ప్రవేశానికి పూర్తి ఫీజులను వసూళ్లు చేస్తున్నారని అన్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫీజులను విడుదల చేయాలని భూపాలపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది గత 9నెలలుగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయలేదు, గురుకులాలలో యూనిఫామ్స్, టెక్ట్స్ బుక్స్ ఇంకా పూర్తిస్థాయిలో ఇవ్వలేదు.సీజనల్ వ్యాధులు వచ్చి విద్యార్థులు వసతిగృహాలు, గురుకులాలు, కెజిబివిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ఈ సమస్యలు పరిష్కారం చేయాలి. నిధులు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. దాంతోపాటు జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎస్ఎంఎస్ హాస్టల్స్ కి పక్క భవనాలను నిర్మించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమస్యలను అన్నింటిని పరిష్కరించని యెడల. విద్యార్థుల అందరితో భారీ ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాగర్ తదితరులు పాల్గొన్నారు

# హైద్రాబాద్ లో జరిగే రాజ్యాంగ పరిరక్షణ మహా సబను విజయ వంతం చేయాలి

**మంగపేట నేటిధాత్రి**



తెలంగాన రాష్ట్ర అంబెద్కర్ యువజన సంఘం వ్యవ స్తాపకులు డా,, జె బి రాజు సర్ రాష్ట్ర అద్యక్షులు సి హెచ్ అవిలయ్య అద్వర్యములో హైద్రాబద్ లో జరిగే రాజ్యాంగ పరిరక్షణ మహాసబను విజయవంతం చేయాలి అని మంగపేట మండల అంబెద్కర్ యువజనసంఘం అద్యక్షులు ప్రదానాకార్యదర్శి లు గుగిల్ల సురేశ్ జానాపట్ల జయరాజు తెలిపారు. డా,, బాబా సాహెబ్ అంబెద్కర్ రచించిన భారత రాజ్యాగాన్ని కాపాడు కోవలసిన అవసరం అన్ని సామాజిక వర్గలమీద ఉంది కావున ఇట్టి మహా సబ అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల నాయకులతో ఏర్పాటు చేయటం జరుగుతుంది కావున మండలములోని అన్ని సామాజిక వర్గాల వారు అంబెద్కర్ అబ్యుదయ వాదులు యువనసంఘం నాయకులు హజరై విజయ వంతం చేయలని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస చారి పూసల నర్సింహారావు జాడి రాంబాబు తదితరులు పాలొగొన్నారు

# పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పని చేసిన గొప్ప వ్యక్తి వైఎస్సార్

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.



**చిట్యాల, నేటిధాత్రి:**

అనునిత్యం రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించిన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం వైఎస్ఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం రోజున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని, వైఎస్ఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం వైఎస్ఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. సంక్షేమానికి కొత్త భాష్యం చెబుతూ.. అభివృద్ధిని పరుగులు పెట్టించిన మహానేత వైఎస్ఆర్ అని ఎమ్మెల్యే అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో మండుటెండలను సైతం లెక్కచేయకుండా చేవేళ్ల నుంచి ఇచ్చాపురం వరకు ప్రజా ప్రస్థానం పేరిట పాదయాత్ర చేపట్టి, కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత వైఎస్ఆర్ కే దక్కుతుందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విద్యార్థి దశ నుంచే రాజకీయాలవైపు అడుగులు వేశారని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో కింది స్థాయి నుంచి సీఎం వరకు అనేక పదవులను చేపట్టారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఆయన ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్ పలువురు కాంగ్రెస్ నేతలు, చిలకల రాయ కొమరు మధు వంశీ ,కామిడీ రత్నాకర్ రెడ్డి గుమ్మడి సత్యనారాయణ్కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# వెంటనే రోడ్డు మరమ్మతులు చేయాలని ఎమ్మెల్యే కోరిన నాయకులు



**జహీరాబాద్ నేటిధాత్రి:**

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శేఖపూర్ గ్రామ మాజి చిన్న రెడ్డి మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు , మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల కురిసిన వర్షానికి గ్రామంలోని ప్రధాన రోడ్డు పూర్తిగా పాడవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు అని తెలపడం జరిగింది, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే రోడ్డు మరమ్మతులు చేయాలని ఆదేశించారు...

# నూతన రిసెప్షన్ సెంటర్ ప్రారంభం

## కేసుల దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించాలి



**చిట్యాల, నేటిధాత్రి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల పోలీస్ స్టేషన్‌లో నేడు వార్షిక తనిఖీ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే, ఐపీఎస్ స్టేషన్ పరిసరాలను సమగ్రంగా పరిశీలించి, సిబ్బందిని వివిధ అంశాలపై మార్గనిర్దేశం చేశారు.తనిఖీలో భాగంగా స్టేషన్ రికార్డులు %-% కేసుల రిజిస్టర్లు, ఎఫ్ఐఆర్ పుస్తకాలు, సీజ్ రికార్డులు, గస్తీ పుస్తకాలు, స్టేషన్ డైరీ మరియు ఇతర పత్రాలను సవివరంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తు వేగంగా, పారదర్శకంగా జరగాలని ఎస్పీ సిబ్బందికి సూచించారు. తనిఖీ అనంతరం పోలీస్ స్టేషన్‌లో నిర్మించిన రిసెప్షన్ రూంను ప్రారంభించారు. ప్రజలు సులభంగా ఫిర్యాదులు నమోదు చేసుకునే విధంగా, స్నేహపూర్వక వాతావరణంలో సేవలు అందించేలా రిసెప్షన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. తదుపరి స్టేషన్ ప్రాంగణంలో వనమహోత్సవం,కార్యక్రమం నిర్వహిoచి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, నాటి మొక్కలను సంరక్షించడం కూడా బాధ్యతగా తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ.సంపత్ రావు,సీఐ. మల్లేష్ యాదవ్, ఎస్ఐ శ్రావణ్ కుమార్, సిబ్బంది, పాల్గొన్నారు.



# ఎస్.ఎఫ్.ఐ ఛలో కలెక్టరేట్ విజయవంతం

- పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదలపై కదిలిన విద్యార్థులు
- విద్యార్థుల నినాదాలతో దద్దరిల్లిన కలెక్టరేట్
- వెంటనే విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్




**సిరిసిల్ల టౌన్:( నేటిధాత్రి)** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని మండిపడ్డారు అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న స్కాలర్షిప్లు, రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో అలసత్వం వహించడం సరికాదని అన్నారు, రాష్ట్రంలో 8000 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని అన్నారు వాటిని విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు రాష్ట్రానికి వెంటనే విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు, పెరిగిన ధరలకనుగుణంగా మెస్-కాస్మోటిక్ చార్జీలను పెంచి బకాయిలు విడుదల చేయాలని అన్నారు అద్దె భవనాల్లో నడుస్తున్న సంక్షేమ వసతి గృహాలకు పక్క భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయొద్దని అన్నారు విద్యార్థుల సమయానికి అనుగుణంగా బస్సులు నడిపించాలని డిమాండ్ చేశారు వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుండెల్లి కళ్యాణ్ కుమార్, ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, గర్ల్స్ కన్వీనర్ సంజన, జిల్లా కమిటీ సభ్యులు సాయి భరత్, శివ, ఎస్ఎఫ్ఐ నాయకులు తిరుపతి, జలంధర్, అరుణ్, విష్ణు, యశ్వంత్ ,కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్లాజా ఆధ్వర్యంలో మహాఅన్నదానం



**మరిపెడ, నేటిధాత్రి** మరిపెడ మండలంలోని ఆర్ఎస్ ప్లాజ వారు ప్రతి సంవత్సరం నిర్వహించే వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఆర్ఎస్ ప్లాజ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమనికి ముక్యఅతిదిగా స్థానిక ఎస్సై బొలగాని సతీష్ గౌడ్ వచ్చి అన్నదాన కార్యక్రమన్ని ప్రారంభించరు, ఈ సందర్భంగా అన్నదాన దాతలు పొదిల నాగరాజు అన్నపూర్ణ,రోటరీ నగర్ ఖమ్మం వాస్తవ్యులు,షేక్ మాదర్ నాజీమ, అబ్బాయిపాలేం వాస్తవ్యులు ఇద్దరు దంపతులు కలిసి అన్న దాన కార్యక్రమం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాగణపతి నవరాత్రుల సందర్భంగా 7 వ రోజు పురస్కరించుకొని సుమారు 1500 వందల మంది పైగా భక్తులకు అన్నదాన వడ్డించే విధంగా అన్ని కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్నా అని సర్వశక్తి సంపంధుడైన పార్వతి దేవి ముద్దుల పుత్రుడు మహాగణపయ్య నవరాత్రులు పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. సకల దేవతలు పూజించే ముందు మొదటి పూజ వినాయకునికి చేస్తేనే మిగతా దేవతలు ఆశీర్వాదాలు లభిస్తాయని కోరిన కోరికలు తీరుతాయని బ్రహ్మ విష్ణు మహేశ్వరులు విగ్నేష్ మహారాజ్ వరం ప్రసాదించారు. మొదటి పూజ గణపయ్యను పూజించుకుంటే ఏ పూజ అయిన సిద్ధించదని సకల దేవతలు వారికి వరం ఇచ్చారని అన్నారు. ఈ నవరాత్రులు అయనని పూజించుకోవడం మాకు మహా ఆనందంగా ఉందని అన్నారు. మండలంలోని నలుమూలల నుండి భక్తులు గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారని అన్నారు. ఈ మహా కార్యక్రమాన్ని మాకు సహా సహాయ సహకారాలు అందించిన్నారు.వారితో పాటు పెద్దలకు ప్రజలకు మా యొక్క ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెసు.సత్తి రెడ్డి,శ్రీపాల్ రెడ్డి,నీరంజన్ రెడ్డి, సోమన్న,కృష్ణ,సల్మాన్,లక్ష్మ రెడ్డి, ఆర్ ఎస్ ప్లాజ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యూరియా కోసం గణపురం మండల రైతులు తిప్పలు



**గణపురం నేటిధాత్రి** గణపురం మండల కేంద్రంలో ఆరుగాలం కష్టపడే రైతుకు అష్ట కష్టాలు తప్పడం లేదు. ఒక వైపు పంటలు సాగు చేయడానికి ప్రకృతి సహకరించక, కావలిసిన ఎరువుల మందులు లభించక నానా ఇబ్బందులు పడుతున్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం ప్రాథమిక సహకార కార్యాలయం వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరారు. ఉదయం నుండే మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు కార్యాలయం వద్దకు చేరుకొని యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు.యూరియా బస్తాల కోసం రైతులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రైతులకు సరిపడా యూరియా ను సరఫరా చేయాలని కోరుతున్నారు. యూరియా లోడు రావడంతో బారులు తీరిన రైతులు.ఎక్కువమంది రావడంతో ఒక రైతుకు ఒక యూరియా బస్తా వచ్చిన సరే అని లైన్ లో నిల్చున్న రైతులు.

# ఘనంగా ఓం శ్రీ సాయి అగ్ని గణేష్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ



**జహీరాబాద్ నేటిధాత్రి:**

జహీరాబాద్, నియోజకవర్గ పట్టణ పరిధిలో కాంతా రెడ్డి కాలనీ బాలాజీ నగర్ సమీపంలో గల ఓం శ్రీ సాయిఅగ్ని గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండపం దగ్గర మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కాంతారెడ్డి కాలనీకి చెందిన శివరాజ్ యాదవ్ వారి కుటుంబ సభ్యులతో నిర్వహించారు. శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ ఈ అన్నదానం కేవలం ఆహారం అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్య కార్యమని, అన్నదానం ద్వారా మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుంది. అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించవచ్చని అదేవిధంగా అన్నదానం స్వీకరించిన వారి ఆశీర్వాదాలు మన జీవితంలో సాను కూలతను తీసుకు వస్తాయి. అన్నదానం ద్వారా ఇతరులకు ఆహారం అందించడం ద్వారా వారి జీవితాన్ని ఇచ్చే అవకాశం లభిస్తుంది అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ కమిటీ సభ్యులు తలారి సందీప్, ఉప్పరి మహేందర్, బి. సంతోష్, తరుణ్, ధనరాజ్, వినయ్ కుమార్, ఉప్పరి దత్తు, సాయి కుమార్, సాయి చరణ్, ప్రణీత్ కుమార్, లడ్డు, తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# రాజయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ

**చిట్యాల, నేటిధాత్రి:**



చిట్యాల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి జయశంకర్ భూపాలపల్లి జిల్లలోనే ఉత్తమ గ్రామ పంచాయతీ గా అవార్డు తీసుకోని మృతి చెందిన లిచిట్యాల గ్రామ దివంగత సర్పంచ్, మాజీ విలేకరి క్రీ శే డాక్టర్ మాసు రాజయ్య 5వ వర్ధంతి కార్యక్రమం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాసు రాజయ్య చారిటబుల్ ట్రస్ట్ నిర్వహాకులు మాసు రమేష్ మాట్లాడుతూ చిట్యాల మండలం లో 25 సంవత్సరాల పాటు విలేకరిగా పనిచేసి అనంతరం చిట్యాల గ్రామ సర్పంచ్ గా గెలుపొంది అనతి కాలంలోనే చిట్యాల గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీ తీర్చిద్దిన మా నాన్న మా నుండి దూరం అయిన కూడా వారు చేసిన సేవలు ఎల్లపుడు చిట్యాల గ్రామ ప్రజల మదిలో ఎల్లపుడు ఉంటాయి అని అన్నారు. లిస్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు బెడ్లు పండ్లు పంపిణి చేయడం జరిగింది అన్నారులిమాసు రాజయ్య ఆశయాలను తాను కోరుకున్న చిట్యాల గ్రామ అభివృద్ధి ని నెరవేర్చుటకు మేం ఎల్లపుడు కృషి చేస్తాం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రాజన్న కుమారుడు రాకేష్, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వివేక్,స్టాఫ్ నర్సులు, రాజన్న అభిమానులు పుల్ల సతీష్ కుమార్, పవన్ కళ్యాణ్,గుండ శైలందర్, బన్నీ, బుచ్చన్న, అజ్జు,తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ పిలుపుతో నర్సంపేట డివిజన్ లో బీఆర్ఎస్ ధర్నాలు, రాస్తారోకోలు

నర్సంపేట,నేటిధాత్రి:
కాళేశ్వరం ప్రాజెక్టుపైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు,నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపురం చెన్నారావుపేట నెక్కొండ నర్సంపేట మండలాలలో ప్రధాన రహదారులు ప్రధాన కూడళ్ల వద్ద టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఖానాపురం మండలం మంగళవారిపేటలో ఆందోళన చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనరసయ్యలు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితమైన అబద్ధాలతో ఆంధ్రకు నీటిని నీటిని పంపించేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి పన్నాగం పన్నారని ఆరోపించారు.కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలు కలిసి కేసీఆర్ పై సిబిఐ ఎంక్వయిరీ అని దొంగ నాటకాలతో బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో ప్రజలు రేవంత్ రెడ్డిని,బిజెపిని కాళేశ్వరంలో ముంచుతారని ఏద్దెవా చేశారు. రేవంత్ రెడ్డి ఖబర్దార్.. ప్రజా పాలన చేతగాక కాళేశ్వరంపై అబద్ధాలు ప్రచారాలు సరైనది కాదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎస్కే మౌలానా, గుగులోత్ బాలు నాయక్, మాజీ సర్పంచులు బాల్ కిషన్,సుమన్, రమేష్, పద్మ, వెంకన్న నాయక్, మాజీ ఎంపిటిసి పూలు నాయక్, సొసైటీ డైరెక్టర్ రాజు, మండల యూత్ అధ్యక్షుడు శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు బంధారపు శ్రీను, తేజావత్ బాలు నాయక్, బొల్లు మురళి పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### దుగ్గొండి మండల కేంద్రంలో రాస్తారోకో..

కాలేశ్వరంపై రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలను నిరసనగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపుతో దుగ్గొండి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వరరావు ఆధ్వర్యంలో మండలం కేంద్రంలో ధర్నా నిర్వహించి రాస్తారోకో చేపట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ పై నిందెలు వేసి వారి పాలనపట్ల కాలయాపన చేయడానికి కుట్రలుచేస్తున్నదని ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు వరంగా నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు పై సిబిఐ దర్యాప్తుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదేశించడం వారి చేతగానితనానికి నిదర్శనమని శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి, టిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ కన్వీనర్ ఎన్నారై శానబోయిన రాజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జిలు మాజీ ఎంపీపీ కార్ల కోమల భద్రయ్య, తోటకూరి రాజు, మెరుగు రాంబాబు గ్రామ ఇన్చార్జిలు ఊరటి మహిపాల్ కొల్లూరి మోహన్ రావు.గుండెకారి రంగారావు లాండే రమేష్, నల్లబెల్లి శోభన్, మార్తాల రాజు, గుండెకారి రవికుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అక్బర్ బాషా, గ్రామ పార్టీ అధ్యక్షులు కూస రాజు, బోరాల లింగయ్య, రాజీవ్ లింగయ్య, నాగరాజు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,మాజీ ఉపసర్పంచ్ సుధాకర్, వెంకన్న,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే ఆయా మండలాల మండల పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.





## మల్లిఖార్జున స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ , నేటిధాత్రి:
మొగుడంపల్లి మండలం ధనసిరి గ్రామంలో మల్లిఖార్జున స్వామి వారిని దర్శించుకొని పల్లకి సేవలో పాల్గొన్న శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,మాజి సర్పంచ్ లు రాజు హస్బి చిన్న రెడ్డి,డిప్యూటీ సర్పంచ్ రాజు నాయకులు గాలేప షర్నప్ప ఓంకార్ రెడ్డి నయీం మాణిక్ అర్జున్ మల్ రెడ్డి సంతోష్ రామన్న శంకరప్ప సిద్ధప్ప,తదితరులు ..

## కాలేశ్వరం ప్రాజెక్టు పై దుష్ప్రచారం మానుకోవాలి

### ఐనవోలు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



నేటిధాత్రి ,అయినవోలు :
కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం ఐనవోలు మండలంలోని పున్నేల్ క్రాస్ రోడ్ వద్ద తంపుల మోహన్ మండల పార్టీ కన్వీనర్ ఆధ్వర్యంలోపెద్ద ఎత్తున్న ధర్నా కార్యక్రమం నిర్వహించారు.
ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ తంపుల మోహన్ మాట్లాడుతూ ఎడారిగా ఉన్న తెలంగాణకు కాళేశ్వరం ప్రాజెక్టుతో పంట పొలాలతో తెలంగాణ సస్యాశ్యామలంగా మారిందని కాంగ్రెస్ చేతగాని ప్రభుత్వం ఓర్వలేక కమీషన్ల పేరుతో కాలాయపాన చేస్తూ బి ఆర్ ఎస్ పార్టీపై నిరాధార ఆరోపణలు చేస్తుందని మండిపడాడు.
ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కళ్లపెల్లి చందర్ రావు, కార్పొరేటర్ రాధిక రెడ్డి, ఇంచార్జులు పోల్లేపలి రామ్మూర్తి, మాజీ సర్పంచులు ఉస్మాన్ అలీ,పల్లకొండ సురేష్, జయశంకర్, రాఘవులు, భూపాల్ రెడ్డి, జగపతి,రాకేష్, కద్దురి రాజు, శ్రీనివాస్,లక్ష్మణ్, ఎల్లగౌడ్,కట్కూరి రాజు,మామిండ్ల సంపత్, కుమార్, జన్ను రాజు,అశోక్, రఘువంశీ,నాగరాజు, లింగారెడ్డి,చందు, రాజశేఖర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన అధినేత పుట్టినరోజు వేడుకలు

### కనకదుర్గ వృద్ధాశ్రమంలో స్వీట్లు పండ్లు పంపిణీ చేసిన నాయకులు

నేటిధాత్రి , అయినవోలు :
జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్ తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాధారం రాజలింగం పార్టీ ప్రచార కార్యదర్శి రాక్ సాగర్ నాయుడు ఆదేశాల మేరకు మంగళవారం జనసేన పార్టీ వర్ధన్న పేట నియోజకవర్గం ఐనవోలు మండల కేంద్రంలో జనసేన ఐలోని మండల అధ్యక్షులు బర్ల శివ ఆధ్వర్యంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది
వర్ధన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు బర్ల శివ ఆధ్వర్యంలో పవన్ పుట్టినరోజు సందర్భంగా పున్నెలు క్రాస్ రోడ్డు వద్ద గల కనక దుర్గ వృద్ధాశ్రమంలో మరియు ఐనవోలు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ముగ్గుల రాజమోహన్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ వర్ధన్నపేట మండలం అధ్యక్షుడు కొండేటి శ్రీకాంత్ నాయకులు పెల్లి రాజ్ కుమార్ తుల శ్రావణ్ కుమార్ ఇల్లందుల జోసెఫ్ ఇల్లందుల హరి రాయపర్తి మండలం నాయకులు ఉప్పరి హరీష్ కొత్తూరీ అంజి తదితరులు పాల్గొన్నారు




# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో పైరవీలకు తావులేదు



- అర్హత ప్రాతిపదికన లబ్ధిదారులకు ఇండ్ల పంపిణీ
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

రామకృష్ణాపూర్, నేటిధాత్రి:
డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకంలో ఎలాంటి పైరవీలకు తావులేకుండా, ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా అధికార యంత్రాంగం లబ్ధిదారులను ఎంపిక చేసిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. మంగళవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కే సీఓఏ క్లబ్ లో ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు,ఇండ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడారు. రామకృష్ణాపూర్ లో 286 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని మొదటి విడతలో భాగంగా 230 మందిని లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ఇండ్లను, ఇంటి పట్టాలను అందిస్తున్నామని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో ఏ దశలోనూ రాజకీయ జోక్యానికి తావు లేకుండా అర్హత ప్రాతిపదికన లబ్ధిదారులకు ఇండ్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి విడతలో ఇల్లు రాని వారు నిరాశ చెందవద్దని అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా ఇండ్లను పంపిణీ చేస్తామని భరోసా కల్పించారు. ఇది నిరంతర ప్రక్రియ అని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇది ఇక్కడితోనే ఆగిపోదని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పరిపాలనలో పేదవారికి ప్రాధాన్యత ఉంటది తప్ప పైరవీలకు ప్రాధాన్యత ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు అమ్ముకోవద్దని పిల్లల భవిష్యత్తు కోసం సొంత ఇంటి అవసరాల కోసం తమ పేరిట అట్టి పెట్టుకోవాలని మంత్రి లబ్ధిదారులకు హితవు పలికారు. కాలేశ్వరం బ్యాక్ వాటర్ వల్ల చెన్నూరు నియోజకవర్గం లోని రైతులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ వో సతీష్ కుమార్, మున్సిపాలిటీ కమిషనర్ గద్దె రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, టిపిసిసి సభ్యులు పి రఘునాథ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వొడ్నాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్, మాజీ చైర్పర్సన్ జంగం కళ, మాజీ వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గణనాధుని సన్నిధిలో లక్ష్మీ గణపతి హోమం



కేసముద్రం/ నేటిధాత్రి:
కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురంలో శ్రీ ధాత్రి రైతు సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణనాధునికి ప్రీతికరమైన 101 రకాల పిండి వంటకాలు స్వామివారికి నైవేద్యంగా సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. మంగళవారం లక్ష్మీ గణపతి హోమం గుగ్గిళ్ళ అరవింద ఆచార్యుల ఆధ్వర్యంలో 18 మంది జంటలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. హోమంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి లక్ష్మీ దంపతులు, సామ ప్రభాకర్ సృజన , కళ్లెం.శ్రీనివాస్ మమత, లింగాల నేతాజీ స్పందన, కొడారి .నాగేంద్రబాబు అనిత, కాసు సతీష్ సుమలత, కుదారి.సాయికిరణ్ ,ప్రవల్లిక, సంఘ రమేష్ రక్షిత, మడుపు శ్రీనివాస్ ,రాని, సామ శ్రీనివాస రజిత, పెండెం రాజవీరు నిర్మల, కొడారి సుధాకర్ హైమ, మండల భాస్కర్ జ్యోతి, షేకిడి రమేష్ రజిని, లింగాల యాకన్న స్రవంతి, శే కిడి వెంకన్న పద్మ, కుసుమ సంతోష్ రాధిక, ఎర్రం శెట్టి మల్లేష్ రమ దంపతులు పాల్గొన్నారు.

## రాయపర్తి పి హెచ్ సి సందర్శన వివిధ ఆరోగ్య కార్యక్రమంల పై సమీక్ష



నడికూడ,నేటిధాత్రి:
డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ విజయ్ కుమార్ రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు పరకాల మండలం మరియు నడికూడ మండలం కు సంభందించిన ఆరోగ్య శాఖ సిబ్బంది కీ ప్రతి నెల మొదటి మంగళవారం నిర్వహించే ఆశ డే నూ ఆకస్మికంగా సందర్శించి తగు చర్యలు సూచనలు తీసుకోవడం జరిగింది.ఆశ కార్యకర్తలు,ఏ ఎన్ ఎం లు హెల్త్ అసిస్టెంట్ లు మరియు సూపర్ వైజర్ కేడర్ కు మీటింగ్ జరిగింది. ఇట్టి మీటింగ్ లొ అందరి రికార్డ్ లను పరిశీలన చేశారు ముఖ్యం గా సిబ్బంది గ్రామాల్లో నిర్వహిస్తున్న ఫీవర్ సర్వే రికార్డ్ లను పరిశీలించి డైలీ ప్రతి ఆశ,ఏ ఎన్ ఎం మరియు హెల్త్ అసిస్టెంట్ లు గృహ సందర్శన చేసి జ్వరం తో బాధపడుతున్న వారిని గుర్తించి అక్కడ కక్కడే రాపిడ్ టెస్ట్ లు చేయాలన్నారు.వెంటనే తగు చికిత్స అందించాలని అన్నారు.ప్రతి రోజు ఫాలో అప్ చేసి అవసరం అయితే పరకాల సివిల్ హాస్పిటల్ కీ రెఫెర్ చేయాలని అన్నారు. సీసనల్ వ్యాధులు ముఖ్యంగా డెంగ్యూ మలేరియా మరియు డయేరియా ప్రభాలకుండా అప్రమత్తం గా వుంటూ సేవలు అందించాలని అన్నారు అదేవిధంగా గ్రామాల్లో అసంక్రమిత వ్యాధులు అనగా డయాబెటిస్ హైపర్టెన్సీ అధిక రక్తపోటు క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ఎప్పటికప్పుడు ట్రీట్మెంట్ మందులను అందించాలని ఆదేశించారు.సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్నట్టు గుర్తిస్తే వారికి క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.టిబి క్షయ వ్యాధి గ్రస్తుల ట్రీట్మెంట్ అందిస్తూ ఫాలోఅప్ చేస్తూ అవసరం ఉన్న వారిని ముఖ్యంగా స్క్రీనింగ్ కు పంపిస్తూ తెమడ పరీక్షలు ఎక్రే లాంటివి టెస్టులు నిర్వహించి అవసరమున్నవారికి వెంటనే ట్రీట్మెంట్ అందించాలని అన్నారు.టి బి కేసుల చికిత్స ఫాలో అప్ సరిగా చేయకుంటే డ్రగ్ రెసిస్టెన్సీ వచ్చి పెషేంట్ కీ ఎం డి ఆర్ చికిత్స అందించాల్సిన ప్రమాదం ఉంటుందని జాగ్రత్తగా వుండాలని అన్నారు. మాతా శిశు సంరక్షణలో ముఖ్యంగా గర్భిణీ స్త్రీలను ఎర్లీగా రిజిస్ట్రేషన్ చేసుకుని హెల్త్ చెకప్స్ నిర్వహించాలని అందుకుగాను 102 వాహనం సేవలను వినియోగించుకోవాలి,డెలివరి ల కు 108ని వినియోగించు కోవాలన్నారు వారిలొ ఐరిస్క్ కేసులను గుర్తించి బర్త్ ప్లానింగ్ హాస్పిటల్స్ ను ముందుగానే నిర్ణయించిన గుర్తించిన ప్రభుత్వ ఆసుపత్రులకు డెలివరీకి తీసుకొని వెళ్ళాలి అన్నారు.ఆరోగ్య పరీక్ష రిజిస్టర్ నూ పరిశీలన చేసి ప్రతి ఆరోగ్య పరీక్ష లకు టి హబ్ కీ పంపించాలని వచ్చిన రిపోర్ట్ లను సంభందించిన రికార్డ్ ల లొ భద్ర పరచి పెషేంట్ లను ఫాలో అప్ చేయాలి అన్నారు.రికార్డ్ ల నిర్వహణ సరిగా లేదని వాటిని వెంటనే సరి చేసుకోకపోతే శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశం లొ స్థానిక వైద్యధికారిని డాక్టర్ దివ్య మరియు మణెమ్మ సి. హెచ్. ఓ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



## కుడా చైర్మన్,బల్దియా కమిషనర్స్, అధికారులతో కలెక్టర్ సమీక్షా.

వరంగల్ జిల్లా ప్రతినిధి/వరంగల్ తూర్పు,నేటిధాత్రి:
వరంగల్ జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి,జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్ భూసేకరణ పురోగతి, గుండు చెరువు,ఖిలా వరంగల్, నిర్వాసితులకు పరిహారం,చెల్లింపు, పర్యాటక ప్రదేశంగా ఉరుసుగుట్ట అభివృద్ధి,కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో గ్రీనరీ,చెరువులకు ఎఫ్టిఎల్ ల ఏర్పాటు తదితర అంశాల పురోగతిని సమీక్షించి సమర్థ నిర్వహణకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ
కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డితో కలిసి గతంలో పలుమార్లు సందర్శించి ఏకవీరదేవి దేవాలయాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుటకు చేయాల్సిన పనులపై అధికారులకు పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. ఏకవీర దేవి దేవాలయం చుట్టూ ఫెన్సింగ్ పూర్తయిందని,ప్రధాన ద్వారం,రహదారి ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలుపగా ఇంకను మిగిలిఉన్న విద్యుత్, మంచినీటి, సూచిక బోర్డులు, గ్రామంలోని విగ్రహాలను సేకరించడం వంటి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27 నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ రాంప్రసాద్,ఈఈ కిరణ్ కుమార్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ స్వామి, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు,ఎన్పిడిసిఎల్ ఎస్ఇ గౌతమ్ రెడ్డి,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, కుడా పిఓ అజిత్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఉర్సు గుట్ట రంగ సముద్రం చెరువును పరిశీలన..

కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్,అదనపు కలెక్టర్ సంధ్యారాణి,సంబంధిత శాఖల అధికారులతో కలిసి వరంగల్ నగరంలోని ఉర్సు గుట్ట వద్దగల రంగ సముద్రం చెరువును పరిశీలించారు. పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయుటకు తగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కుడా అధికారులను ఆదేశించారు.నగర ప్రజలు సాయంత్రం వేళల్లో సేదతీర్చుటకు గాను రంగసముద్రం చెరువుకు రోడ్డు వెంబడి



ఆనుకొని రోడ్డువైపు వాకింగ్ ట్రాక్, సీటింగ్,తదితర ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రంగసముద్రం చెరువు నుండి రంగాలీల మైదానం వరకు అనుసంధానం చేస్తూ రంగాలీల మైదానంలో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.


## మల్లికార్జున స్వామి పల్లకి సేవ



జహీరాబాద్ , నేటిధాత్రి:
జహీరాబాద్ నియోజకవర్గ ము, మొగడంపల్లి మండలంలోని ధనశ్రీ గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు . గ్రామంలో ఉన్న చిన్న పెద్దలు,కులాలకు,మతాలకు ,రాజకీయ పార్టీలకు అతీతంగా మల్లికార్జున స్వామి పల్లకి సేవలో భాగస్వాములు అవుతారు . ఈ పల్లకి సేవ ఎన్నో ఏళ్లుగా గ్రామస్తులు అంతా కలిసి గ్రామంలో పాదరక్షలు వేసుకోకుండా, ఆటలు పాటలు భజనలు, కీర్తనలతో నిర్వహిస్తారు ఈ పల్లకి సేవ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం నుండి హనుమాన్ మందిరం వరకు చేస్తారు మహిళాలు పిల్లలు అనేక సాంస్కృతిక కార్యక్రమలు చేస్తారు.ఇట్టి పల్లకి సేవకు గ్రామం వారే కాకుండా ,కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుండి పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో దనశ్రీ మల్లయ్య ముత్య, ప్రముఖ కవి డాక్టర్. పెద్దగొల్ల నారాయణ , జగన్నాథ్ ,విశ్వనాథ్ యాదవ్ దుర్గయ్య, తుల్జరం ,వేణు గోపాల్ ,కాడిగే వేణు, శ్రీనివాస్,తుల్జారం, పవన్, అఖిల్,పవనకుమార్, నీతిస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక



బుధవారం 03-09-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 134 రూ॥ 6.00





# నేటిధాత్రి 9
NETI DHATHRI 9

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం



పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# జోరు వర్షంలో..మొక్కజొన్నతో ఇలా ట్రై చేయండి!



**నేటిధాత్రి,డెస్క్:**
చిటపట వర్షంతో వాతావరణం కాస్త ఆహ్లాదకరంగా హాయిగా ఉంటుంది. ఈ చలిలో చక్కగా వేడి వేడి పకోడీలు లేదా అప్పుడే కాల్చిన మొక్కజొన్న కంకిలు తింటుంటే సామిరంగా..ప్రాణం భలే హాయిగా ఉంటుంది. ప్రస్తుతం ఉరుకులు పరుగులు జీవితం కారణంగా అలాంటి ఆనందాలే మరిచిపోతున్నాం. దీనికి తోడు అందరూ ఉద్యోగాలు, చదువులు పేరుతో పట్టణాల బాటపట్టడంతో..అవన్నీ మర్చిపోవాల్సి వస్తుంది.
ఐతే పట్టణాల్లో వాటి ప్లేస్లో మార్కెట్లో ఎక్కువగా స్వీట్కార్న్లు వచ్చాయి. కనీసం వీటితో ఈ జోరు వానలో నాటి జ్ఞాపకాలను నెమరువేసుకోవచ్చు హాయిగా. ఈ స్వీట్ నాటు మొక్కజొన్నలు స్థానంలో వచ్చిన ఈ స్వీట్ కార్న్లతో అలనాటి ఆ సంతోషాన్ని ఆస్వాదిద్దామా! ఇక ఆలస్యం ఎందుకు వాటితో చేసే స్నాక్ ఐటెం ఏంటో చూసేద్దాం
స్వీట్ కార్న్ వడలు తయారీ విధానం
కావాల్సిన పదార్థాలు
స్వీట్ కార్న్ పెద్దది–ఒకటి
జీలకర్ర– 1 టేబుల్ స్పూన్
ఎండు మిర్చి పొడి–1 టేబుల్ స్పూన్
సెనగపిండి– 3 టేబుల్ స్పూన్
బొంబాయి రవ్వ–1 టేబుల్ స్పూన్
బియ్యపిండి–1 టేబుల్ స్పూన్
సన్నగా తరిగిన కొత్తిమీర, వెల్లుల్లి, పచ్చిమిర్చి, క్యాప్సికమ్ (సరిపడా) తయారీ విధానం: స్వీట్కార్న్ఉడికించుకుని వలిచి మెత్తగా రుబ్బుకోవాలి. ఆ తర్వాత పైన చెప్పినవి ఓ మిక్సింగ్ బౌల్లోకి తీసుకుని, రుబ్బిన స్వీట్కార్న్ క్రిమంలో కలుపుకోవాలి.,రుచికి సరిపడా ఉప్పు వేసి వడలు మాదిరిగా చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని డీప్ ఫ్రై చేసుకోవాలి లేదా నాన్స్టిక్ పాన్లో కొద్ది మోతాదు. ఆయిల్ వేసుకుని డీప్ ఫై చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని టమాటా, పుదీనా చెట్నీ గానీ, టమాటా కెచప్తో గాని తింటుంటే ఆ రుచే వేరబ్బా!

## స్వీట్కార్న్.. మొక్కజొన్న.. రెండింటిలో ఏవి మంచివంటే..

దేశీబుట్ట అంటే మనకు వర్షాకాలంలో లభించే మొక్కజొన్న కంకులు అని అర్థం. అసలు చాలా మందిలో ఈ కంకులు తింటే మంచిదేనా అనే అనుమానం కలగడం సహజం. వీటితో పాటు స్వీట్కార్న్ కూడా ఎక్కువగా లభిస్తాయి.. ఈ రెండింటిలో ఏవి ఆరోగ్యానికి మంచివంటే..

**హైలైట్:**
మొక్కజొన్నలో చాలా రకాలు స్వీట్ కార్న్, మొక్కజొన్నలో ఏది ఆరోగ్యమంటే..
మొక్కజొన్న కంకుల బిజినెస్ కూడా విస్తరిస్తుంది. చాలా చోట్ల రహదారుల పక్కన మొక్క జొన్న కంకులను అమ్ముతూ ఉంటారు. ఈ మొక్క జొన్న కంకులలో కూడా రెండు రకాలు ఉంటాయి. అవి 1) స్వీట్ కార్న్ 2) దేశీబుట్టా. స్వీట్ కార్న్ అనేది ఏడాది పొడవునా, సీజన్ లతో సంబంధం లేకుండా మనకు లభిస్తూ ఉంటుంది. కానీ దేశీబుట్టా మాత్రం మనకు కేవలం వర్షాకాలం సీజన్ లో మాత్రమే లభిస్తుంది. కావున అనేక మంది వర్షాకాలం సీజన్ లో దేశీబుట్టా మొక్క జొన్న కంకులను తినేందుకు ఆసక్తిని చూపిస్తారు. ఈ మొక్క జొన్న కంకులకు ధర కూడా అంతలా ఉండకపోవడంతో అనేక మంది ఈ వర్షకాలం సీజన్ లో వీటిని ఖరీదు చేసి రకరకాల ఆహార పదార్థాలు, పాయసాలు చేసుకుంటూ ఉంటారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు మొక్క జొన్న కంకులు తినేందుకు ఎదురుచూస్తూ ఉంటారు. ఈ మొక్క జొన్న కంకులతో మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి పెద్దగా ఎవరూ పట్టించుకోరు. కేవలం ఈ మొక్క జొన్న కంకులను ఒక్క రోజు మాత్రమే తింటారు కనుక ఎటువంటి ఆందోళనలు, భయాలు పెట్టుకోకుండా తృప్తిగా వాటిని ఆరగిస్తారు. ఈ రెండు రకాల మొక్క జొన్న కంకులతో అనేక రకాల వెరైటీలను చేసుకోవచ్చు. కంకులతో పిండిలా చేసుకుని గారెలు లేదా వాటిని రుబ్బుకుని పాయసంలా చేసుకుని ఆరగిస్తారు. అంతే కాకుండా వేరే రకాల ఆహార పదార్థాలను కూడా చేసుకుంటారు.
కానీ కొంత మందిలో ఒక రకమైన సందేహం కలుగుతుంది. అసలు స్వీట్ కార్న్ మరియు దేశీబుట్టా జాతులలో ఏది ఆరోగ్యానికి మంచిది? అని. ఈ ప్రశ్నకు న్యూట్రీషియనిస్టులు ఏం చెప్పారో ఇప్పుడు చూద్దాం.
మనకు ఏడాది పొడవున లభించే స్వీట్ కార్న్ కానీ కేవలం వర్షాకాలంలో మాత్రమే లభించే దేశీబుట్టాను కానీ తీసుకున్నపుడు దేని ప్రయోజనాలు దానికే ఉంటాయి. దేని ఆకర్షణ విధానాలు దానికే ఉంటాయి. కావున ఈ రెండు వెరైటీలలో ఏది ఉత్తమం అని చాలా మంది ఆలోచిస్తారు. ఒక వ్యక్తి రెండు రకాల వెరైటీలను తీసుకున్నపుడు ఏ వెరైటీ ఉత్తమంగా పని చేస్తుందనే విషయం గురించి ప్రముఖ సెలబ్రెటీ న్యూట్రీషియనిస్ట్ ఒకరు ఈ విధంగా చెప్పుకొచ్చారు. ఆయన సోషల్ మీడియా వేదిక ఇన్స్టాగ్రామ్లో ఒక సుదీర్ఘ పోస్టును పంచుకున్నారు. ఆయన చెప్పిన దాని ప్రకారం..
స్వీట్ కార్న్ ను హైబ్రిడ్ విత్తనాల నుంచి పండిస్తారు. ఈ జాతి మొక్క జొన్న కంకులు పెరిగేందుకు చాలా రకాల పోషకాలు అవసరం ఉంటాయి. ఇది చాలా తీపిగా ఉండడం వలన దీనిలో ఉండే పోషకాల సాంద్రత కూడా తక్కువగా ఉంటుంది. ఇది పండేందుకు మనం చాలా రకాల పురుగు మందులను వాడాల్సి వస్తుంది. ఇది పెద్ద మొత్తంలో పండించడం వలన దానిలో ఉండే పోషక విలువలు దెబ్బతింటాయి. ఇలా పురుగు మందులను అధికంగా వాడడం వలన పర్యావరణం దెబ్బ తింటుంది. మరియు వీటిల్లో ఉండే పోషక విలువలు హరించుకుపోతాయి. మరియు ఇందులో అధిక మొత్తంలో షుగర్ కంటెంట్, తక్కువ మొత్తంలో ఫైబర్ కంటెంట్ ఉంటుంది. ఈ విషయాన్ని అంతగా ఎవరూ పట్టించుకోరని న్యూట్రీషియనిస్ట్ తెలిపారు.
మన దేశీయ మొక్క జొన్న రకం దేశీ బుట్టా విషయానికి వస్తే మాత్రం ఈ మొక్క జొన్న రకంలో దాదాపు 3000పై చిలుకు వెరైటీలు ఉన్నాయి. అంతే కాకుండా ఈ జాతి మొక్క జొన్న పంటను పెంచడం చాలా సులువు. ఇది కేవలం నీరు, ఎరువు లతో సులభంగా పెరుగుతుందని న్యూట్రీషియనిస్ట్ వివరించారు. ఈ మొక్క జొన్న జాతిని ఇతర పంటలలో అంతర పంటగా కూడా వేస్తారు. ఇలా అంతర పంటగా వేయడం వలన ఇవి ఎటువంటి తెగుళ్లు సోకకుండా ఉండేందుకు సహాయపడతాయి. కావున వీటికి పురుగుమందులు ఎక్కువగా పిచికారీ చేయాల్సిన అవసరం ఉండదు. ఈ మొక్క జొన్న పొత్తులు స్వీట్ కార్న్లా కాకుండా పరిపక్వత చెంది ఉంటాయి. ఇందులో ఉండే పోషకాల వలన శరీరంలోని బ్లడ్ షుగర్ అదుపులో ఉంటుంది. స్వీట్ కార్న్ లో అధికంగా ఉండే షుగర్ స్థాయిలు ఈ జాతి మొక్క జొన్న కంకులలోకి వచ్చేసరికి కాంప్లెక్స్ స్టార్చ్గా మార్చబడతాయి.



దేశీ బుట్టాలో ఉన్న అధిక ఫైబర్ కంటెంట్ వలన మన రక్తంలో ఉన్న గ్లూకోజ్ లెవల్స్ కూడా ఇంప్రూవ్ అవుతాయి. దీనివలన మన జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుందని న్యూట్రీషియనిస్ట్ తెలిపారు. స్వీట్ కార్న్ అనేది ఏడాది మొత్తం పాటు లభిస్తుంది. కానీ దేశీ బుట్టా అనేది కేవలం రెయినీ సీజన్ లో మాత్రమే లభిస్తుంది కావున ఈ రెయినీ సీజన్ లో దేశీ బుట్టా మొక్క జొన్న కంకులను తినేందుకు మొగ్గు చూపమని న్యూట్రీషియనిస్ట్ తెలిపారు. స్వీట్ కార్న్ తో పోల్చుకుంటే, దేశీ బుట్టా జాతి కంకులతో శరీరానికి మాత్రమే కాకుండా పర్యావరణానికి కూడా మేలు కలుగుతుంది. అందువలన ఈ రెయినీ సీజన్ లో స్వీట్ కార్న్ కన్నా దేశీ బుట్టా కంకులను తీసుకోవడమే ఉత్తమంఅని న్యూట్రీషియనిస్టులు తెలిపారు.



స్వీట్ కార్న్ అనేది కేవలం రుచికరమైన స్నాక్ మాత్రమే కాదు, ఆరోగ్యానికి మేలు చేసే పోషక ఆహారంగా గుర్తింపు పొందింది. ఇందులో న్యూట్రిషన్ పరంగా ఎన్నో విలువైన అంశాలు ఉన్నాయి, ఇవి మన శరీరాన్ని శక్తివంతంగా, ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడతాయి. శరీరానికి అవసరమైన పోషకాలు స్వీట్ కార్న్లో మెగ్నీషియం, ఐరన్, కాపర్, జింక్ వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో హార్మోన్ల సమతుల్యత, రక్త సంచారం, కండరాల పనితీరు వంటి అనేక ప్రాథమిక కార్యకలాపాలను సజావుగా కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. జీర్ణక్రియకు సహాయపడుతుంది స్వీట్ కార్న్లో ఫైబర్ అధికంగా ఉండటం వలన జీర్ణక్రియ మెరుగవుతుంది. మలబద్ధకం, గ్యాస్, ఆమ్లపిత్తం వంటి సమస్యలను ఇది తగ్గించడంలో సహాయపడుతుంది. పేగుల ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తుంది. ఎముకలు, గుండె, కిడ్నీలకు మేలు ఇందులో ఉన్న ఖనిజాలు ఎముకల బలాన్ని పెంచుతాయి. గుండె ఆరోగ్యంగా పనిచేయడానికి అవసరమైన పోషకాల్ని అందిస్తాయి. కిడ్నీల పనితీరుపైనా మంచి ప్రభావం చూపుతాయి. బరువు పెరగాలనుకునేవారికి ఉత్తమం ఒక కప్పు స్వీట్ కార్న్లో సుమారు 342 క్యాలరీలు ఉంటాయి. అధిక శక్తి అవసరమవుతున్నవారు లేదా బరువు పెరగాలనుకునే వారు తమ డైట్లో దీనిని చేర్చుకోవచ్చు. క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తుంది స్వీట్ కార్న్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంతో శరీరంలో ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గించి, కోలన్ క్యాన్సర్ వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. షుగర్ ఉన్నవారికి ఉపయోగపడుతుంది స్వీట్ కార్న్లో ఉండే ఫైటోకెమికల్స్ రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. పేషెంట్లు తగిన పరిమితిలో తీసుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. రోజువారీ ఆహారంలో స్వీట్ కార్న్ను చేర్చుకుంటే రుచి మాత్రమే కాదు, ఆరోగ్యానికి అనేక రకాల లాభాలు కూడా పొందవచ్చు. శక్తివంతమైన శరీరం, బలమైన ఇమ్యూనిటీ కోసం ఈ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తప్పనిసరిగా డైట్లో చేర్చండి.

# వెల్లుల్లి రెబ్బలను ఇలా తయారు చేసి తాగండి



వెల్లుల్లిపాయలను మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. వీటి వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లి వంటకాలకు రుచిని అందించడమే కాదు, మనకు ఆరోగ్య ప్రయోజనాలను కూడా ఇస్తుంది. అందుకనే రోజూ ఉదయం 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తినాలని చెబుతుంటారు. అయితే వెల్లుల్లి ఘాటుగా ఉంటుంది కనుక దాన్ని తినడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. కానీ వెల్లుల్లి రెబ్బలను నీటిలో వేసి మరిగించి డికాషన్లా తయారు చేసి తాగవచ్చు. ఇందులోనే అవసరం అనుకుంటే రుచి కోసం కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఈ వెల్లుల్లి రెబ్బల టీని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. దీన్ని తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. మనకు కలిగే పలు వ్యాధులను నయం చేయడంలో వెల్లుల్లి ఎంతగానో పనిచేస్తుంది.

# సపోటా పండ్లలో అనేక పోషకాలు



ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అందులో భాగంగానే మనకు ఏడాది పొడవునా లభించే పండ్లతోపాటు సీజన్లను బట్టి లభించే పండ్లు కూడా మార్కెట్లో అందుబాటులో ఉంటాయి. అయితే కొన్ని రకాల పండ్లను చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. అలాంటి పండ్లలో సపోటా పండ్లు కూడా ఒకటి. ఇవి తియ్యగా ఉన్నప్పటికీ చాలా మంది వీటిని తినరు. కానీ సపోటా పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. సపోటా పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల సపోటా పండ్లను తింటే సుమారుగా 140 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 34 గ్రాములు, చక్కెరలు 15 గ్రాములు, ఫైబర్ 9 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, కొవ్వులు 2 గ్రాములు లభిస్తాయి.

# మన వంటల్లో చింతకాయలను ఉపయోగిస్తే ఎక్కువ మేలు


చింత పండను మనం వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. పప్పు, చారు, సాంబార్ వంటి వంటలతోపాటు పులిహోర, స్వీట్లు, పులుసు వంటి వంటల్లోనూ చింత పండును వేస్తుంటారు. ఇది చాలా పుల్లగా ఉంటుంది కనుక వంటల్లో వేసి పులుపు కోసం ఉపయోగిస్తుంటారు. చింత పండును వేస్తే వంటలకు చక్కని రుచి వస్తుంది. అయితే మీకు తెలుసా..? చింత పండు కన్నా చింత కాయల్లోనే అధిక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు చింతకాయల్లో ఉంటాయి. చింతపండు కన్నా చింతకాయలను ఉపయోగిస్తేనే ఎక్కువ మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. చింత కాయలను నేరుగా తినలేరు. కానీ వీటిని వంటల్లో ఉపయోగించవచ్చు. వీటితో పచ్చడి, సూప్. కూరలు, పులిహోర వంటివి చేసి తినవచ్చు. దీంతో పలు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**అధికంగా విటమిన్ సి..**
చింతపండులో కన్నా చింతకాయల్లోనే విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. అందువల్ల చింత పండు కాస్త తియ్యగా ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ కాయ మాత్రం చాలా పుల్లగా ఉంటుంది. అందుకు అందులో ఉండే విటమిన్ సి నే కారణం అని చెప్పవచ్చు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. మహిళలకు చింతకాయలు ఎంతగానో మేలు చేస్తాయి. అందుకనే గర్భంతో ఉన్న మహిళలను చింతకాయలు తినాలని చెబుతుంటారు. వారికి కూడా
ఆ సమయంలో పుల్లగా ఏమైనా తినాలని అనిపిస్తుంది. అందువల్ల
ఆ సమయంలో చింతకాయలను తింటే మేలు జరుగుతుంది.

**మలబద్దకానికి చెక్..**
చింతకాయలను తింటే ఫైబర్ అధికంగా లభిస్తుంది. చింత పండులో ఇది తక్కువగా ఉంటుంది. చింతకాయలను తింటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీంతో మలబద్ధకం తగ్గిపోతుంది. చింతకాయల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. ఇవి గ్యాస్, పొట్ట ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. చింతకాయలు సహజసిద్ధమైన లాక్సేటివ్గా కూడా పనిచేస్తాయి. ఎంతటి తీవ్ర మలబద్దకాన్ని అయినా సరే తగ్గిస్తాయి. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. చింతకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా చింత పండు కన్నా ఆకుపచ్చ రంగులో ఉండే కాయల్లోనే అధికంగా యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కాయ పండుగా మారే కొద్దీ అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల శాతం తగ్గుతుంది. చింతకాయల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**వాపులు, నొప్పులకు..**
చింతకాయల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. చింతకాయల్లో ఉండే సమ్మేళనాలు షుగర్ లెవల్స్ను తగ్గిస్తాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఈ కాయల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు షుగర్ను నియంత్రిస్తాయి. అందువల్ల డయాబెటిస్
ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఈ కాయల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటే ఇన్ఫెక్షన్లు తగ్గిపోతాయి. చింతకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్ను సంరక్షిస్తాయి. ఈ కాయల్లో ప్రొ సయనైడిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి లివర్లో ఉండే వ్యర్థాలను బయటకు పంపి లివర్ను క్లీన్ చేస్తాయి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. ఇలా చింతకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే కొందరికి ఈ కాయలను తింటే గ్యాస్ సమస్య రావచ్చు. అలాంటి వారు చింతకాయలకు దూరంగా ఉండాలి.

# దానిమ్మ ఆకుల నీళ్లను రోజూ తాగితే ఎన్నో లాభాలు..




దానిమ్మ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. చూసేందుకు ఈ పండ్లు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. చాలా మంది ఈ పండ్లను ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే దానిమ్మ పండ్లు మాత్రమే కాదు, దానిమ్మ ఆకులు కూడా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ ఆకుల్లో ఎన్నో ఔషధ విలువలు ఉంటాయి. దానిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుంటే ఎంతో లాభం కలుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ నీళ్లను తాగడం వల్ల పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని అంటున్నారు. దానిమ్మ ఆకుల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి మనకు పోషణను అందించడంతోపాటు రోగాల నుంచి బయట పడేలా చేస్తాయి. దానిమ్మ ఆకుల నీళ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తాగినా అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు.

**నిద్రలేమి సమస్యకు..**
దానిమ్మ ఆకుల నీళ్లను తాగితే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ ఆకుల్లో ఉండే సమ్మేళనాలు పొట్టలో ఉండే అసౌకర్యాన్ని తొలగిస్తాయి. కడుపు నొప్పి నుంచి బయట పడేలా చేస్తాయి. ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగితే విరేచనాలు తగ్గుతాయి. అజీర్తి, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. దానిమ్మ ఆకుల నీళ్లను తాగడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. దానిమ్మ ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ ఆకులు యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలను కూడా కలిగి ఉంటాయి. అందువల్ల ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, గొంతు నొప్పి వంటి సమస్యలు తగ్గిపోతాయి.

**చర్మ సంరక్షణకు..**
దానిమ్మ ఆకుల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ ఆకులతో పేస్ట్ను తయారు చేసి రాస్తుంటే చర్మంపై కలిగే అసౌకర్యం, దురద, గజ్జి, తామర, మొటిమలు వంటి చర్మ సమస్యలు తగ్గుతాయి. చర్మం వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. చర్మంపై ఉండే ఎరుపుదనం పోతుంది. దానిమ్మ ఆకుల నీళ్లను తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. దీంతో కణాలు పునరుత్తేజం చెందుతాయి. ముఖ్యంగా చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఈ ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**షుగర్ నియంత్రణకు..**
ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగుతుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ప్రీ డయాబెటిస్ లేదా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఈ నీళ్లు మేలు చేస్తాయి. రోజూ ఈ నీళ్లను తాగుతుంటే షుగర్ను అదుపులో ఉంచుకోవచ్చు. దానిమ్మ ఆకులతో నీళ్లను తయారు చేసిన తరువాత గోరు వెచ్చగా ఉన్నప్పుడు సేవించాలి. అవసరం అనుకుంటే రుచి కోసం తేనె, నిమ్మరసం కలుపుకోవచ్చు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు ఈ నీళ్లను తాగకూడదు. చిన్నారులకు ఈ నీళ్లను తాగించకూడదు. అలర్జీలు ఉన్నవారు కూడా ఈ నీళ్లను తాగడం మంచిదికాదు. దానిమ్మ ఆకులు చాలా శుభ్రంగా ఉండేవి తీసుకుని నీళ్లను తయారు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా ఈ నీళ్లను తాగితే అనేక లాభాలను పొందవచ్చు.

# బాదం టీ తో అనేక లాభాలు



రోజూ ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి మళ్లీ నిద్రించే వరకు చాలా మంది టీ, కాఫీలను సేవిస్తుంటారు. టీ, కాఫీలను తాగడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. శరీరం ఉత్తేజంగా మారుతుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. తల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే టీ, కాఫీలను అతిగా తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. అందుకు బదులుగా ఆరోగ్యకరమైన పానీయాలను తాగాల్సి ఉంటుంది. అలాంటి వాటిల్లో బాదం టీ కూడా ఒకటి. బాదం పాలతో లేదా బాదం పొడితో బాదం టీని తయారు చేస్తారు. ఇది రుచిగా ఉండడమే కాదు, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా బయట కాకుండా ఇంట్లో బాదం టీని తయారు చేసి తాగితే దాంతో అనేక లాభాలను పొందవచ్చు. బాదంపప్పును పోషకాలకు గనిగా చెబుతారు. అందువల్ల బాదం టీ ని తయారు చేసి తాగితే రుచికి రుచి, పోషకాలకు పోషకాలను పొందవచ్చు.

**చర్మ సంరక్షణకు..**
బాదంపప్పులో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్గా పనిచేస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. విటమిన్ ఇ శరీర రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. క్యాన్సర్ కణాలను నాశనం చేసే శక్తి విటమిన్ ఇ కి ఉంటుంది. ఇది చర్మాన్ని సైతం సంరక్షిస్తుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలను తొలగిస్తుంది. దీంతో చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు.

**మెదడు ఆరోగ్యానికి..**
బాదంపప్పులో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. ఇది నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్గా ఉంటారు. ఉత్సాహంగా మారుతారు. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే వారు బాదం టీని తాగుతుంటే ఫలితం ఉంటుంది. ఈ టీని చక్కెర లేకుండా సేవిస్తే షుగర్ లెవల్స్ను కంట్రోల్లో ఉంచుకోవచ్చు. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. బాదంపప్పులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ పప్పులో పాలీ అన్శాచురేటెడ్, మోనో అన్శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి రక్త నాళాల్లో ఉండే కొవ్వును కరిగిస్తాయి. దీంతో గుండె పోటు రాకుండా నివారించవచ్చు.

**ఎముకల దృఢత్వానికి..**
ఈ టీని తాగితే ఫైబర్ కూడా అధికంగా లభిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకునేలా చేస్తుంది. కొందరు భోజనం చేసిన తరువాత టీ తాగుతుంటారు. అది తాగితే అసిడిటీ వస్తుంది. కానీ బాదం టీని సేవిస్తుంటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. గ్యాస్ సమస్య తగ్గుతుంది. అజీర్తి నుంచి బయట పడవచ్చు. ఈ టీలో క్యాల్షియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా మారుస్తుంది. బాదం టీలో అనేక బి విటమిన్లు ఉంటాయి. ఇవి మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్గా ఉండేలా చేస్తాయి. బాదంపప్పులో ఉండే విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి. కనుక మీరు రోజూ తాగే టీ, కాఫీలకు బదులుగా బాదం టీని తాగితే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.

# కవితది వారి కుటుంబ సమస్య



**హైదరాబాద్,నేటిధాత్రి:**
భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ కావడంపై తాము స్పందించబోమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని చెప్పారు. ఆస్తులు, వాటాల్లో వారి మధ్య తగాదాలున్నాయని గతంలోనే తాను చెప్పినట్లు- గుర్తు చేశారు. ఆ తగాదాలే సస్పెన్షన్‌కు దారి తీసి ఉండొచ్చన్నారు. కొందరు కవిత వెనుక ఉన్నామన్నారు. మరికొందరు హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నామని చెబుతున్నారు. కానీ, మేం ప్రజల వెంట ఉన్నాం. మిగతా ఎవరి వెనకాల లేము. మేం ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. ప్రజలు మా వెంట ఉన్నారు. ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అవినీతిపరులందరినీ దూరం పెడతాం. కేసీఆర్ కుటుంబం కూడా అవినీతిలో కూరుకుపోయింది. అవినీతి సంపదలో వాటాల విషయంలో తగాదా వచ్చినట్లుంది. వారి తగాదాలతో మాకు సంబంధం లేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అలాగే కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదని, అవినీతిపరులకు ఇందులో స్థానం లేదన్నారు. ఇదిలావుంటే కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం హైదరాబాద్‌లో స్పందించారు. కల్వకుంట్ల కవితది కుటుంబ సమస్య, డబ్బులు సమస్య అని ఆయన అవర్ణించారు. కవిత సస్పెన్షన్ విషయం కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని అంశమని స్పష్టం చేశారు. పంపకాలలో తేడా వచ్చినందుకే కవిత మాట్లాడుతోందని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై పూర్తి విషయాలు బయట పెట్టాలంటూ కవితను ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనక రేవంత్ రెడ్డి ఎందుకు ఉంటారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ బాగోతాన్ని బయటపెట్టిందే సీఎం రేవంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఎంపీ అనిల్ గుర్తు చేశారు. ఇక ఇదే అంశంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కవిత చెప్పిన విషయాలను సాక్ష్యంగా తీసుకోవాలని ఆయన అభిప్రాయ పడ్డారు. 10 ఏళ్ల అవినీతి విషయాలను రాతపూర్వకంగా సీబీఐకి ఇవ్వాలని ఈ సందర్భంగా కవితకు ఆయన సూచించారు. తన కుటుంబంలో ఎవరెంత అవినీతి చేశారో కూడా బయట వచ్చి చెప్పాలంటూ కవితను ఆయన డిమాండ్ చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీలోకి కవితను తీసుకునేది లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# కాళేశ్వరం కూలింది...బిఆర్ఎస్ కుప్పకూలింది



**హైదరాబాద్,నేటిధాత్రి:**
మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఅరెస్ కూలిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలిపోతే, బీఆర్ఎస్ మూడు ముక్కలు అయ్యిందని ఎద్దేవా చేశారు. అవినీతి పరులకు బీజేపీలో చోటులేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు విషయంలో కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. సీబీఐతో దర్యాప్తు చేయాలంటూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పు కొచ్చారు. కాళేశ్వరం విషయంలో 22 నెలల నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాలయాపన చేశారో.. తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో తన దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు సీబీఐకి ఆ ఆధారాలు ఇచ్చి విచారణకు సహకరించాలని ఎంపీ లక్ష్మణ్ సూచించారు. కాగ్ కూడా అవినీతి జరిగింది, లోపాలు ఉన్నాయాని చెప్పిందని స్పష్టం చేశారు. ఘోష్ కమిషన్ నివేదికలో క్రిమినల్ రిఫరెన్స్ లేకుండా నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్ల పాత్ర ఏంటో స్పష్టంగా చెప్పలేదని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీష్ రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారు అని చెప్పారని గుర్తు చేశారు. హరీష్ రావు, సంతోష్ అవినీతి అనకొండలు అని చెప్పిందని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటుకు యువత, ఉద్యోగులు, ప్రజలు పోరాటం చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుంది. భారత రాష్ట్ర సమితి రూ. వందలకోట్లకు పడగలెత్తింది. ఇటీవల కాళేశ్వరం కూలితే.. తాజాగా భారత రాష్ట్ర సమితి కూలిపోయింది. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీశ్‌రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారని, వారిద్దరూ అవినీతి అనకొండలు అని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ను బలిపశువును చేశారని అన్నారు. అంటే హరీశ్‌రావు, సంతోష్ అవినీతిలో కేసీఆర్‌కు పాత్ర ఉందనే అర్థం. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి.. అవినీతిపరులకు శిక్ష పడాలి. అవినీతిలో అధికారులు, కాంట్రాక్టర్లు ఎవరున్నా వారిని శిక్షించాలని ఎంపీ లక్ష్మణ్ అన్నారు. ఇరువురు తెలంగాణ ఆస్తులు కొల్లగొట్టారని విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటుకు అనేక మంది యువత, ఉద్యోగులు, ప్రజలు తెలంగాణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుని, కోట్లకు పడగలు ఎత్తిందని మండిపడ్డారు. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి, అవినీతిపరులకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను బలిపశువును చేసారని కవిత అంటు-న్నారు, అంటే హరీష్ రావు, సంతోష్ రావుల అవినీతి కేసీఆర్‌కు తెలుసా అని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అవినీతిలో అధికారులు, కాంట్రాక్టులు ఎవరున్నా వారిని శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# సమాచార లోపం.. రైతులకు శాపం.

- యూరియా సరఫరా పై.. అధికారుల నిర్లిప్తత.
- యూరియా కోసం.. రోజంత రైతుల పడిగాపు.



బాలానగర్ /నేటిధాత్రి:
సమహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలంలో యూరియా దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం లేవగానే.. తమ పొలం ముఖం చూడకుండా బాలానగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం వద్దకు చేరుకుంటున్నారు. వరుసలో నిలబడి యూరియా ఎప్పుడు వస్తుందోనని ఎదురుచూస్తున్నారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ.. పంటలు సాగు చేసి యూరియా కోసం పొలం పనులు చేసుకోకుండా కాళ్లకు చెప్పులు అరిగేలా తిరుగుతున్న ఏ ఒక్కరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే తాము సాగు చేసిన మొక్కలకు యూరియా లేక గిడనబారి పోతున్నయన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కనీసం యూరియా . ఉందా? లేదా? అన్న విషయం కూడా తమకు చెప్పడం లేదని వాపోయారు. స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి స్పందించి యూరియా సరఫరా చేసి తమ సమస్యను తీర్చాలని డిమాండ్ చేశారు.

# యూరియా కొరతపై ఎమ్మెల్యే మాణిక్ రావు ధర్నా, అరెస్ట్

జహీరాబాద్,నేటిధాత్రి:
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో యూరియా కొరతపై ఎమ్మెల్యే మాణిక్ రావు మంగళవారం మధ్యాహ్నం 65వ నంబర్ జాతీయ రహదారిపై ధర్నాకు ఉపక్రమించగా పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. రైతులు పంటలకు యూరియా లేక ఇబ్బంది పడుతున్నా పట్టించుకునేవారు లేరని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. ఈ ధర్నా



కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

జహీరాబాద్ , నేటిధాత్రి:
ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు నివాళులు అర్పించిన సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్ జహీరాబాద్: ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు. జహీరాబాద్ మండల పరిధిలోని హొతి( బి) గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అలిగే తరుణ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులులు అర్పించి అన్నధన కార్యక్రమం చేపట్టరు. అనంతరం యువజన కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్



మాట్లాడుతూ ప్రజలకు ఆయన అందించిన సేవలు గుర్తుచేసుకున్నారు. పేద ప్రజలకు అండగా అనేక పథకాలు అందించారని అన్నారు. ఆయన చేసిన సేవలు మరవబోము ఆయన అడుగుజాడలలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన యువజన కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్ అభిషేక్ బి అశోక్ ఇ.స్వరాజ్ ఆకాష్ నీవు దూరమైన. దినకర్ వినోద్ నవీన్ మహిపాల్ ప్రవీణ్ కుమార్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు



# కన్నబిడ్డ కంటే పార్టీ శ్రేయస్సే ముఖ్యమని కేసీఆర్ చాటారు : ఎమ్మెల్యే పల్లా

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
కన్నబిడ్డ కంటే పార్టీ శ్రేయస్సే ముఖ్యమని కేసీఆర్ తెలియజేశారు అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. కవిత సస్పెన్షన్‌పై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పందించారు. పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకే కవితపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 60 లక్షల పార్టీ కార్యకర్తల మనోతభావాల మేరకు కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా చర్యలు తప్పువు. కాంగ్రెస్ ఉచ్చులో పడి ఆ పార్టీ చెప్పినట్లు కవిత నడుచుకుంటున్నారు. ప్రాంతీయ పార్టీల్లో కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారింది అని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
ఎమ్మెల్సీ కవిత ఇటీవలి కాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉన్నందున పార్టీ అధిష్టానం ఈ విషయాన్నీ తీవ్రంగా పరిగణిస్తున్నది. పార్టీ అధ్యక్షులు కేసీఆర్ కవితను తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారని బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది.

# అందుకే కఠిన నిర్ణయం



**హైదరాబాద్,నేటిధాత్రి:**
బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేయడంపై పార్టీకి చెందిన మరో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్పందించారు. పార్టీ సీనియర్ నాయకురాలు కవిత గత కొన్ని నెలలుగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్‌ను, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కవిత అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని చెప్పారు.
పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్‌రావుకు వ్యతిరేకంగా కూడా కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారని శ్రవణ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనుల్లో అవినీతి చోటుచేసుకుందని సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలకు పరోక్షంగా మద్దతు పలుకుతున్నట్లుగా కవిత వ్యాఖ్యలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. అంతేగాక పార్టీ మరో నేత సంతోష్‌రావుకు వ్యతిరేకంగా కూడా కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారని చెప్పారు.
కవిత ఇలా క్రమం తప్పకుండా మీడియాలో పార్టీ నాయకత్వాన్ని కించపర్చేలా వ్యాఖ్యలు చేస్తుండటంతో లక్షల మంది కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారని శ్రవణ్ అన్నారు. అందుకే పార్టీ అధినేత కేసీఆర్ ఆమెపట్ల కఠిన నిర్ణయం తీసుకున్నారని, కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని చెప్పారు.

# పరకాలలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



పరకాల,నేటిధాత్రి:
పట్టణలోని స్థానిక బస్టాండ్ కూడలిలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి మరియు తెలుగు ఇండస్ట్రీ హీరో కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం పట్టణ అధ్యక్షులు శివ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ కూడలిలో బాణాసంచా పేల్చి కేకు కత్తిరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభు,బొచ్చు భాను,బొచ్చు కళ్యాణ్,మేకల దిలీప్,రామంచ నరేష్,డింపు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానా లతో ఆకాశాన్నంటిన కూరగాయల ధరలు

నెక్కొండ, నేటిధాత్రి:
రాష్ట్రవ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి .అయితే ఈనెల 7 న చంద్ర గ్రహణం ఉన్నందున శనివారం తో గణపతి నవరాత్రులు ముగించి నిమజ్జనం చెయ్యాలని పండితులు అంటున్నారు. దీంతో వినాయక మండపాల నిర్వాహకులు అన్నదానాలు చేస్తున్నారు. ఒక్కసారిగా కూరగాయల రేట్లు విపరీతంగా పెరిగాయని నిర్వాహకులు అంటున్నారు. ఒక బస్తా బెండకాయలు వంద నుండి 200 పలికేది గతంలో గణపతి అన్నదానాలతో ఒక్కసారిగా 700 నుండి 800 రూపాయలు ఒక బస్తా బెండకాయ పెరిగినాయని, దీంతోపాటు అన్ని కూరగాయల రేట్లు విపరీతంగా పెరిగాయని గణపతి నిర్వాహకులు కూరగాయ వ్యాపారాలు అంటున్నారు. ఏది ఏమైనా గణపతి నవరాత్రుల సందర్భంగా టెంటు హౌస్, సౌండ్ సిస్టం డీజే, వంట మాస్టర్లకు, ఈ తొమ్మిది రోజులు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది.

## కోహీర్: 3, 4 తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలు



జహీరాబాద్ , నేటిధాత్రి:
మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్ మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం, స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 3, 4 తేదీల్లో దిగ్వాల్ గురుకుల పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడతాయి. ఈ పోటీలలో అండర్-14, 17 బాల బాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ వంటి క్రీడలు జరుగుతాయి. మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల విద్యార్థులు ఈ క్రీడా పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జన హృదయ నేతకు ఘన నివాళి



నల్లబెల్లి, నేటిధాత్రి:
జనహృదయనేత అపార భగీరథుడు రైతు బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు చేసిన సేవలు ఇప్పటికీ అలాగే కొనసాగుతున్నాయని. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దూరి తిరుపతిరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్, ఇస్తారి శేఖర్ గౌడ్, నాయకులు జిల్లా మునీందర్, పెంతల కొమురారెడ్డి, బత్తిని మహేష్ యాదవ్, వెంగళ దాస్ రమేష్, జట్టి రామ్మూర్తి, జంగిలి మోహన్, చిట్యాల ఉపేందర్ రెడ్డి, కుటుంబ రఘుపతి, హౌసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పుట్టినరోజు వేడుకలు

జహీరాబాద్ నేటిధాత్రి:
జహీరాబాద్లో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను పవన్ కళ్యాణ్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. జహీరాబాద్లో పవన్ కళ్యాణ్ పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు సాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో విజయ్, విఠల్ గౌడ్, బండి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టు మీద విచారణకు భయపడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్



ములుగు జిల్లా, నేటిధాత్రి:
మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు ములుగు జిల్లా కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా ఆధ్వర్యంలో మీడియా సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ మాట్లాడుతూ...
కాళేశ్వరం ప్రాజెక్టు మీద అవినీతి జరిగిందని ప్రభుత్వం సీబీఐ కి విచారణ చేయడానికి అప్పగిస్తే బి ఆర్ ఎస్ నాయకులకు ఎందుకు అంత భయం అవినీతి జరిగిందని కేసీఆర్ బిడ్డ కవితనే స్వయంగా ప్రెస్ మీట్ పెట్టీ మరి మా పార్టీ నాయకులు ప్రధానంగా హరీష్ రావు, సంతోష్ రావు ఇంకా ముగ్గురు నలుగురి వల్లనే అవినీతి జరిగిందని చెప్పారు దానికి సమాధానం చెప్పాలి అంతే కానీ రోడ్ల మీద వెనకాల నలుగురిని వేసుకుని ధర్నాలు చేయడం తప్పుడు మాటలు మాట్లాడుతూ చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలి అని అన్నారు. సీబీఐ కేంద్రానికి సంబంధించి దర్యాప్తు సంస్థ నిజానిజాలు వారే బయటపెడతారు అని బయపడి హైకోర్టుకు వెళ్లి సీబీఐ విచారణ జరగకుండా చూడాలని కోరడంలోనే మీ అవినీతి బయటపడుతుందని నిజంగా కాళేశ్వరం ప్రాజెక్టు మీద అవినీతి జరగకుంటే సీబీఐ విచారణకి మద్దతు తెలుపాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో యురియా మీద తప్పుడు ప్రచారం చేస్తూ బి ఆర్ ఎస్,బీజేపీ పార్టీలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారు.యూరియా మీద ములుగు జిల్లాలో కొందరు కనిసన అవగాహన లేని బీజేపీ నేతలు ప్రెస్ మిట్లు పెట్టడం సిగ్గు చేటు అని కేంద్రం నుండి రాష్ట్రానికి యూరియా తెప్పియ్యలేని 8 మంది బీజేపీ ఎంపీ లు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఏం చేస్తున్నారని అన్నారు యూరియా సరఫరా కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తుందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు చెప్పిన విషయం గుర్తు పెట్టుకుని మాట్లాడాలని చెప్పారు.బి ఆర్ ఎస్ పార్టీ ఏ ఒక్క రోజయిన యూరియా గురించి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిందా?ములుగు జిల్లాకి గత సంవత్సరం ఆగస్టులో 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కదా ఈ సంవత్సరం ఆగస్టు వరకు సుమారు 11 వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని కానీ బి ఆర్ ఎస్,బీజేపీ పార్టీలు కావాలని రైతులను రెచ్చగొట్టి ఆందోళనకు గురి చేస్తున్నాయని అన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజా ప్రభుత్వం మీద,ములుగు నియోజకవర్గంలో గతంలో ఎన్నడు లేని విధంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మంత్రి సీతక్క మీద తప్పుడు ఆరోపణలు చేస్తూ ఏదో చేయాలని ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్రంలో వారి పార్టీలు కనుమరుగయ్యే పరిస్థితి ఉంది కాబట్టే ఇలాంటి ఆరోపణల చేస్తున్నాయని అన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసిన తప్పుడు ప్రచారం,ఆరోపణలు చేసిన మంత్రి సీతక్క ప్రతిష్టను ఏమి చేయలేరని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు,మహిళ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

## మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి





**రామయంపేట(మెదక్),నేటిధాత్రి:**
విఘ్నాలను తొలగించే ఆదిదేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని మెదక్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని పంచముఖి గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం ఇంటి వద్ద ప్రతిష్టాపించిన గణనాథునికి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచముఖి గణేష్ మండలి వద్ద అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్నదానం నిర్వహించడం శుభపరిమాణమని అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని అన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని పట్టణాల్లో , గ్రామాలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గణేష్ మండలి సభ్యులు మాజీ ఎమ్మెల్యేను శాల్వతో సన్మానించి మెమొంటోను అందజేశారు.వీరివెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఆర్కే. శ్రీనివాస్, మాయ. మల్లేశం,న్యాయవాది. జీవన్ రావు, నాయకులు లింగారెడ్డి, కృష్ణ గౌడ్, ప్రభు రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి ,జుబేర్ అహ్మద్ ,శంకర్ గుప్తా,మాయ. శ్రీనివాస్,నగేష్ ,వేణు రవి,రంజిత్ నాయక్,గణేష్ మండలి సభ్యులు తదితరులు ఉన్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999